మనం ఉత్తరాంధ్ర
సోమవారం | 1 | జనవరి | 2018 | పేజీలు :12

గతం గడిచింది...నూతన మొచ్చింది..!



- గతంలోని తీపి జ్ఞాపకాలతో
- కోటి ఆశలతో కొత్త ఏడాదిలోకి
- అడుగుపెడుతున్న జిల్లా ప్రజానీకానికి
- నూతన వత్సర శుభాకాంక్షలు తెలిపిన
- అధికార యంత్రాంగం..ప్రజాప్రతినిధులు

కోటి ఆశలు కొత్త ఆశయాలు 2018



2017ను కాలగర్భంలో కలిపేస్తూ కొత్త సంవత్సరం 2018కి స్వాగతం పలుకుతూ కేరింతలతో స్వీట్లు పంచుకుంటూ.. అరమోడ్పు కన్నులతో గ్లాసులు కలుపుకుంటూ, పరస్పరం హ్యాపీ న్యూ ఇయర్ చెప్పకుంటూ యువతీ యువకులు, ఆపై వయసువారు అర్ధరాత్రి పన్నెండు గంటలు కాగానే ఉల్లాసంలో, ఉత్సాహంలో తేలియాడారు. ఇళ్లల్లో, పబ్బుల్లో, క్లబ్బుల్లో, రోడ్లపైన, వీధుల్లోనూ నూతనోత్తేజంతో అంబరాన్ని తాకేలా ఉద్వేగభరితంగా చిందులేశారు. పాటలతో, డ్యాన్సులతో, మైమరచిపోయారు. పల్లెల్లో, పట్నాల్లో, నగరాల్లో, పాతకు పాతరగా, కొత్తకు జాతరగా సాక్షాత్కరించిన సన్నివేశమిది. మరోవంక.. ఇవేవీ పట్టనట్టు రోజువారీగా ఉండే రేపటి గురించిన చింతతో బడుగు జీవుల ఆవాసాలు పొద్దుగూకిన కొద్దిసేపటికే చలిపులి బారిన పడకుండా ముడుచుకుపోయి నిశ్శబ్దంగా నిద్రలోకి జారుకున్నాయి. రెండు విభిన్న దృశ్యాలను అర్ధరాత్రి ఆవిష్కరించే కొత్త సంవత్సరం 2018 ఈ సారైనా అందరినీ సంతోషపరిచి, ఆనందాన్ని పంచాలని ఆశిద్దాం..!

వివరాలు 6, 7 పేజీల్లో

రాష్ట్రంలో ప్రజాస్వామ్యం అపహాస్యం పాలైంది



డాబాగార్డెన్స్, మనం న్యూస్ : తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో ప్రజాస్వామ్యం అపహాస్యం పాలైందని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేత బొత్స సత్యనారాయణ అన్నారు. పార్టీ కార్యాలయంలో ఆదివారం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇష్టానుసారంగా వ్యహరిస్తుందని, రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ప్రజాస్వామ్యానికి తూట్లు పొడుస్తుందన్నారు. పోలీస్ వ్యవస్థను చేతుల్లోకి తీసుకొని ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని, రాజ్యాంగ విరుద్ధంగా వ్యవహరిస్తూ 22 మంది ప్రతిపక్ష ఎమ్మెల్యేలను తెలుగుదేశం పార్టీ చేర్చుకుని ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. మంత్రి మండలికి .. మిగతా 8వ పేజీలో

నిబంధనల నీడలో ఎంజాయ్

భారీగా వాహనాలు సీజ్, కథం తొక్కిన పోలీసులు

కేసుల నమోదు సంఖ్య 1000కి పైమాటే, లక్షల్లో వసూళ్ళు

కోడి పందేల వైపు కన్నెత్తి చూడని పోలీసులు



అండగా నిలిచిన ఉద్యోగ సంఘాలు

కుంటుంబానికి రెండు దుప్పట్లు చొప్పున్న పంపిణీ

మనం న్యూస్,హిరమండలం /కొత్తూరు : వంశధార నిర్వాసిత గ్రామాల కుటుంబాలకు తమ వంతు సహాయంగా జిల్లాలోని ఉద్యోగ సంఘాలు ఆదుకున్నాయి. జిల్లా కలెక్టర్ ధనుంజయరెడ్డి,జాయింట్ కలెక్టర్ చక్రధర్ సూచనల మేరకు ఉద్యోగ సంఘాలు తమ వంతుగా 12లక్షల రూ।।ల తో దుప్పట్లు,ఇతర వస్త్రాలను కొనుగోలు చేసి పాతపట్నం ఎమ్మెల్యే,జిల్లా కలెక్టర్ చేతులమీదుగా ఆదివారం మెట్టూరు,బిట్1,బిట్2 లో సుమారు ఐదు వేలమంది నిర్వాసిత కుటుంబాలకు ఒక్కొక్క కుటుంబానికి రెండు దుప్పట్లు చొప్పున్న అందజేశారు. ఈ కార్యక్రమములో ఎమ్మెల్యే కలమట వెంకటరమణమూర్తి తోపాటు కొత్తూరు,హిరమండలం తహశీల్దార్ కాళీప్రసాద్, సావిత్రి, ప్రత్యేకాధికారి రాజారావు,ఎంపీడీవో రామస్వామి,పలుశాఖ అధికారులు పాల్గొన్నారు



మాట వినపడదూ...నెట్ పనిచేయదు

కొయ్యూరు, మనం న్యూస్: ప్రపంచం సాంకేతికత తో పరుగులు తీస్తున్న ప్రస్తుత పరిస్థితుల్లో కూడా మన్యం లో ఇంకా ఫోన్ మోగని పరిస్థితి నెలకొంది విశాఖ ఏజెన్సీ లో ఓ మోస్తరుగా అక్కడక్కడ సెల్ టవర్లు ఉన్నాయి వీటిలో అధిక శాతం టవర్లనూ భారత సంచార నిగమ్ లిమిటెడ్ (బిఎస్ఎన్ఎల్) నిర్వహిస్తోంది దీనికి మైదానంలో త్రీజీ సిగ్నల్ వస్తున్న మన్యం లో మాత్రం చాలా చోట్ల టూజీ కే పరిమితం అవుతుంది గతం లో మూడో పార్టీ ద్వారా నిర్మాణం చేసిన టవర్లు పనితీరు మరింత దారుణంగా ఉంది మావోయిస్టు ప్రభావిత ప్రాంతంలో నిర్మాణం చేసిన టవర్లు బాగానే ఉన్నా వాటి సేవలు మాత్రం సరిగా లేవు సిగ్నల్ సరిగా లేక కొన్ని టవర్లు పనిచేయడం లేదు చాలా చోట్ల జీపిఆర్ఎస్ పనిచేయకపోవడంతో ఇంటర్నెట్ రావటం లేదు దీంతో మెయిల్స్ మరియు వాట్సప్ వంటి వి పనిచేయడం లేదు.

జిల్లా పోలీసు అధికారులు మన్యంలో ఉన్నా బిఎస్ఎన్ఎల్ టవర్లు పనితీరు మెరుగుపరిచే వాటిని ఫోర్ జీ కి పెంచాలని కేంద్రం కు విన్నవించారు అయిన ఫలితం లేకుండా పోయింది అన్ని శాఖల పై అధికారులు మండల సంబంధిత అధికారులు కు మెయిల్స్ పంపుతారు వాటిని చదివి తిరిగి సమాధానం పంపించ వలసి ఉంటుంది ఇక ఆశ్రమ పాఠశాలల విద్యార్థులు రోజు బయోమెట్రిక్ వేయాలసి ఉన్నా జీపిఆర్ఎస్ లేకపోవడం తో సాధ్యం కావడం లేదు అదే విధంగా నిర్ణీత సమయంలో గా అధికారులు బయోమెట్రిక్ వేయాలి మరియు అంగన్వాడీ వర్కర్లు సర్వేలు చేస్తారు ఆ డేటాను కూడా సంబంధిత అధికారులు కు పంపాలి అయితే జీపిఆర్ఎస్ పనిచేయని కారణంగా సకాలంలో పంపించలేకపోతున్నారు మొదట విడత లో కేంద్రం మన్యానికి 12 టవర్లు ను రెండవ విడత లో 50 టవర్లు ను మంజూరు చేసింది 2011 లో జిల్లా ను మావోయిస్టుల ప్రభావిత ప్రాంతంగా ఎంపిక చేసింది దీని లో భాగం గా మన్యం కు రోడ్లు మరియు టవర్లు ను నిర్మాణం చేస్తారు మూడో పార్టీ ద్వారా నిర్మాణం చేస్తున్న టవర్లకు బిఎస్ఎన్ఎల్ అధికారులు పర్యవేక్షణ లేకపోవడం తో వాటిలో సరిగ్గా సిగ్నల్ ఉండటం లేదు కాత్రగడ్డ లో టవర్ ఉన్నప్పటికీ ఫోన్ లు పనిచేయడం లేదు ఒక్కో పని చేసిన వాయిస్ సరిగ్గా వినపడటం లేదు దయచేసి వీటిని బాగుచేయాలి దారకర్ల నారాయణమూర్తి సర్పంచ్ శరభన్నపాలెం సిగ్నల్ సరిగా లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం వాట్సప్ పని చేయకపోవడంతో ఇబ్బందిగా ఉంటుంది పి.మూర్తి , విద్యార్థి : మా ఊర్లోనే టవర్ ఉన్నా మాట వినబడని పరిస్థితి నెలకొంది. దీనిపై అధికారులకు ఎన్నిసార్లు పిర్యాదు చేసిన స్పందన లేదు వేమల అప్పారావు కాత్రగడ్డ

జిల్లా అన్ని రంగాల్లో మొదటి స్థానంలో నిలుపుతా

అభివృద్ధి ప్రణాళికలతో జిల్లా ప్రగతికి కృషి

ఎంపీ కింజరాపు రామ్మోహన్నాయుడు



(మనం ప్రతినిధి, శ్రీకాకుళం) జిల్లాను అన్ని రంగాల్లో మొదటి స్థానంలో నిలిపుతామని శ్రీకాకుళం పార్లమెంట్ సభ్యులు కింజరాపు రామ్మోహన్నాయుడు స్పష్టంచేసారు. ఆదివారం స్థానిక ప్రజాసదన్లో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఎంపీ మాట్లాడుతూ మానవ వనరులు, సహజ వనరులకు కొదవలేదని ఎంతో శక్తివంతమైన జిల్లా అని అన్నారు. శక్తులను వెలికి తీసి జిల్లాన అభివృద్ధి పథంలో తీర్చిదిద్దేందుకు ప్రత్యేక ప్రణాళికతో జిల్లా ప్రగతికి కృషిచేస్తున్నట్లు వివరించారు. 2017 సంవత్సరంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలకు అడుగులు వేసామని అదే స్ఫూర్తితో 2018లో మరింత ప్రగతి పదంలో జిల్లాను నిలిపేలా కృషిచేస్తానన్నారు. ఇప్పటివరకు ఈ ఏడాది మూడు సమావేశాలు జరిగాయని 18 సార్ల పార్లమెంట్ చర్చల్లో పాల్గొన్నానని వివరించారు. జిల్లాను ప్రధానంగా పట్టి పీడుస్తున్న ఉద్దానం కిడ్నీ సమస్యల పరిష్కారానికి పార్లమెంట్లో జిల్లా వాణిని వినిపించానని తెలిపారు. అదేవిధంగా అడ్డగోలుగా జరిగిన రాష్ట్ర విభజనతో ఉత్తరాంధ్రకు ఎంతో నష్టం జరిగిందని వ్యవసాయాధారిత జిల్లాగా శ్రీకాకుళం అభివృద్ధికి మరింత కృషిచేసేందుకు గానూ విభజన చట్టంలో ఇచ్చిన హామీల అమలుకు పార్లమెంట్ సమావేశాల్లో ప్రస్తావించానన్నారు. జిల్లాలో తరచూ సంభవించే వరదలతో ఆస్తి, ప్రాణ నష్టం అధికంగా ఉండేదని వీటి నష్ట నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై పార్లమెంట్లో చర్చించామన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ప్రత్యేక రైల్వే జోన్గా ఏర్పాటుచేసేందుకు ప్రైవేటు బిల్లును పెట్టడం జరిగిందని ఈ సమావేశాల్లో వీటిని అమలు చేసేందుకు కృషిచేస్తామన్నారు. జిల్లాలో పలు ప్రాంతాల్లో రైల్వే స్టేషన్లో మౌళిక వసతులు, తదితర సమస్యలు ఉన్నాయని బ్రిటీష్ కాలం నుంచి ఉన్న పలు రైల్వే స్టేషన్ల అభివృద్ధికి కేంద్ర రైల్వే మంత్రితో సంప్రదించానన్నారు. పలు రైళ్ల కొన్ని స్టేషన్లలో నిలుపుదలచేసేందుకు చర్యలు చేపడుతున్నానని కొద్ది రోజుల్లో ఇవి పరిష్కారం కానున్నాయన్నారు. ఇప్పటివరకు రూ 23 కోట్లు ఎంపీలాడ్ నిధులు ఖర్చుచేయడం జరిగిందని ఎన్ఆర్ఇజిఎస్ కన్వర్జన్సీతో పలు అభివృద్ధి కార్యక్రమాలుకు ఖర్చుచేయడం జరిగిందన్నారు. రూ 17 కోట్లతో సీసీ రోడ్లు నిర్మాణం చేపట్టడం జరిగిందని కోటి రూపాయలతో డ్రైన్లు ఏర్పాటు , 65 స్మశాన వాటికల నిర్మాణం గ్రామాల్లో అవసరమైన మౌళిక సదుపాయాలు విద్యుత్ సరఫరా మెరుగు పరిచే దిశగా సబ్స్టేషన్లు ఏర్పాటు , 80 కమ్యూనిటీ భవనాలు నిర్మాణం , రచ్చబండ, గ్రంథాలయాలు ఏర్పాటు , జిల్లాలో ఉన్న ప్రముఖ బౌద్ధ క్షేత్రాలు శాలిహుండం, దంతపురం అభివృద్ధికి, కోటి యాభై లక్షలు ఖర్చుచేసామని అదే విధంగా శ్రీకాకుళం ఆర్టీసీలో ప్రయాణికుల సౌకర్యం కోసం యాభై లక్షల ఎంపీలాడ్ నిధులు అందించడం జరిగిందన్నారు. అదే విధంగా వైఫై సర్వీసుల సైతం అం దుబాటులోకి వచ్చేలా చర్యలు చేపట్టామన్నారు. ప్రజల శాశ్విత ప్రయోజనాలు దృష్టిలో ఉంచుకొని ప్రజలకు ఉపయోగపడే ఎన్నో కార్యక్రమాలు ఎంపీ లాడ్ నిధుల ద్వారా చేపట్టామన్నారు. ప్రధానంగా వ్యవసాయానికి పెద్దపీఠ వేసానని ఇందుకోసం వంశధార ప్రాజెక్టుకు ముఖ్యమంత్రి చంద్రబాబు సహకారంతో నిధులు ఖర్చుచేయడం జరిగిందని నిర్వాశితుల త్యాగం ఎంతో గొప్పదని వారికి రుణ పడి ఉంటానని వంశధార ప్రాజెక్టులు పూర్తయితే జిల్లా శ్యామలంగా మారుతుందని మరింత అదనపు ఆయకట్టుకు సాగునీరందించడంతోపాటు తాగునీటి సమస్య కూడా భవిష్యత్తులో తలెత్తదన్నారు. రైతు రెండు పంటలు పండించేలా తనవంతు బాధ్యతగా ప్రాజెక్టులు పూర్తిచేసేందుకు కృషిచేస్తానని మార్చి నాటికి ప్రాజెక్టులను పూర్తి చేసి జాతికి అంకితం చేస్తానన్నారు. నిర్వాశితుల సమస్యలు సైతం పూర్తి స్థాయిలో పరిష్కారానికి చర్యలు చేపడతానని అవసరమైతే మరిన్ని ఎంపీ లాడ్ నిధులు వినియోగిస్తామన్నారు. ఆఫ్షోర్ రిజర్వాయర్ నిర్మాణానికి చర్యలు చేపడుతున్నామని రూ 464 కోట్లతో చేపట్టే ఈ ప్రాజెక్టు జూన్ నాటికి పూర్తిచేస్తానన్నారు. నాగావళి వంశధార నదుల అనుసంధానం సానుకూల క్లియరెన్స్ లభించిందని నేరడి బ్యారేజ్ నిర్మాణానికి ట్రిబ్యునల్ అడ్డంకులు లేకుండా చర్యలు చేపడుతున్నామని రూ 556 కోట్ల అంఛనా వ్యయంతో రానున్న సంవత్సరంలో ఈ ప్రాజెక్టును పూర్తిచేస్తామన్నారు అదేవిధంగా వంశధార, నాగావళి నది పరివాహక ప్రాంతాల్లో గల గ్రామాల్లో రూ 11వందల కోట్లతో కరకట్టల నిర్మాణం చేపట్టడంతోపాటు ఇరిగేషన్కు పెద్దపీఠ వేస్తామన్నారు. రణస్థలం నుంచి ఇచ్ఛాపురం వరకు జాతీయ రహదారి అభివృద్ధికి విస్తరణకు చర్యలు చేపడుతున్నామని అదే విధంగా పోలాకి, డోల, పూండి నౌపాడ మీదుగా జాతీయ రహదారి విస్తరణ ఏర్పాటుకు కృషిచేస్తామన్నారు. కళింగపట్నం నుంచి పార్వతీపురం వరకు ఉన్న రహదారులను జాతీయ రహదారులుగా అనుసంధానంచేయనున్నామని జిల్లాలో పర్యాటక ప్రాంతాలకు కొదవలేదని పర్యాటక ప్రాంతాలను పూర్తి స్థాయిలో అభివృద్ధి చెందించేందుకు తనవంతు ప్రయత్నంగా కేంద్ర మంత్రులతో సంప్రదిస్తున్నామని జిల్లా పర్యాటక ప్రాంత వివరాలు తెలిపేలా బుక్లెట్ను ముద్రించి వాటిని కేంద్రమంత్రులకు దృష్టికి తీసుకువెళ్తామన్నారు. ఆలయాల అభివృద్ధికి సైతం కృషిచేస్తానని తెలిపారు. 2017వ సంవత్సరం తన జీవితంలో మరచిపోలేనిదని ఎంతో ప్రతిష్టాత్మకమైన ఐక్యరాజ్య సమితి సమావేశాల్లో చిన్న వయస్సులోనే తనకు పాల్గొని ప్రసంగించే అవకాశం కలిగిందని తెలిపారు. రాష్ట్రానికి ప్రత్యేక రైల్వేజోన్ కోసం ప్రధాని నరేంద్రమోడీని కేంద్ర రైల్వే మంత్రిని కలుస్తానని అదే విధంగా విశాఖపట్నంలోనే ప్రత్యేక రైల్వేజోన్ హెడ్ క్వార్టర్స్ ఏర్పాటయ్యేలా కృషిచేస్తానన్నారు. ఆమదాలవలసలో గతంలో ఉన్న సుగర్ ఫ్యాక్టరీ ఇన్ఫ్రాస్ట్రెక్చర్ను పూర్తిస్థాయిలో వినియోగించుకునేలా ప్రభుత్వ విప్ కూన రవికుమార్ సహకారంతో ఆమదాలవలసలో ఆగ్రో బేస్డ్ ఇండస్ట్రీ ఏర్పాటుకు , పొందూరులో టెక్స్టైల్ పార్కు కు చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. అదేవిధంగా పలాస ప్రాంతంలో స్థానిక ప్రజాప్రతినిధుల సహకారంతో అక్కడ విస్తారంగా పండే కొబ్బరి, జీడి పంటలను మరింత అభివృద్ధి చెందించే దిశగా కృషివిజ్ఞాన కేంద్రం నెలకొల్పేందుకు చర్యలు చేపడతానని 2018 నూతన సంవత్సరంలో జిల్లాను మరింత ప్రగతి నపదంలో అన్ని రంగాల్లో పరుగులు పెట్టిస్తామన్నారు. ఇప్పటికీ జిల్లాలో 25 ప్రాంతాల్లో సరైన సిగ్నల్ వ్యవస్థ లేదని బీఎస్ఎన్ఎల్ ద్వారా గిరిజన , ప్రాంతాల్లో సెల్ టవర్స్ ఏర్పాటుకు చర్యలు చేపడతామన్నారు. విద్యలో జిల్లాను మొదటి స్థానంలో నిలిపేలా చర్యలు చేపడతామని తెలిపారు. గ్రామీణాభివృద్ధికి సైతం కృషిచేస్తానని జాతీయ స్థాయిలో 83 పంచాయితీలు అభివృద్ధి పదంలో ఉండగా 33 పంచాయితీలు ప్రగతి పదంలో నిలిచాయని జిల్లాలో అంపోలు పంచాయితీ అన్నింటా ఆదర్శంగా నిలవడం అభినందనీయమన్నారు. కేంద్రం సహకారంతో ముఖ్యమంత్రి చంద్రబాబు, ప్రజాప్రతినిధులు, మంత్రుల తోడ్పాటుతో ప్రత్యేక ప్రణాళికతో జిల్లా అభివృద్ధికి అత్యధిక నిధులు సాధిస్తామన్నారు. జిల్లాలో రైతు శుభిక్షంగా ఉండేలా చర్యలు చేపడతామన్నారు. 2018 ఎంతో ప్రత్యేకమైన సంవత్సరమని ఈ నూతన సంవత్సరంలో ఓటరుగా నమోదుచేసుకున్న వనతరం ఓటర్లంతా 21వ శతాబ్దానికి కొత్త శకం ఓటర్లని యువతను అన్ని రంగాల్లో ప్రగతి పదంలో నిలిపేలా పార్లమెంట్ సభ్యునిగా తనవంతు సహకారాన్ని అందిస్తానన్నారు. ఈ సమావేశంలో చౌదరి బాబ్జీ , ముద్దాడ కృష్ణమూర్తి నాయుడు, అరవల రవీంద్ర, గొండు వెంకటరమణమూర్తి, మోహనరావు, పాల్గొన్నారు.

ప్రధానమంత్రిచంద్రన్న బీమా పేదలకు వరం



కవిటి, మనం ప్రతినిధి : శ్రీకాకుళంజిల్లా కవిటి మండలంలోని బి.గోనపపుట్టుగ పంచాయితీలోని తుంగానపుట్టుగ గ్రామంలో తుంగాన.లక్ష్మినారాయణ శనివారం మృతి చెందంగా విషయం తెలిసిన సర్పంచ్ శ్రీ బద్రి, ప్రకాష్ గారు మృతిని కుమారుడు మరిము నామిని చంద్రయ్యకు తక్షణసహాయం ఐదువేలు రూపాయిలు అందించారు. చంద్రన్న భీమా పేదలకు వరం అని తెలిపారు. భీమా మిత్ర కూమారి పాల్గొన్నారు.

2 నుంచి జన్మాభూమి గ్రామసభలు

మనం న్యూస్, సరుబుజ్జిలి : సరుబుజ్జిలి మండలంలో 2018 జనవరి 2 నుంచి 11 వరకు జన్మాభూమి గ్రామసభలు నిర్వహించబడుచున్నావని ఎం.పి.డి.ఒ ఎం.పావని ఆదివారం స్థానిక విలేకరులకు తేలియజేశారు.ఈ జన్మభూమి గ్రామసభనా పార్థిలకు అతీతంగా ప్రజల విజయవంతం చేయులని ఈ సందర్భముగా ఆమె కోరారు.

మున్సిపల్ చైర్‌పర్సన్ తమ్మినేని గీత

ఆమదాలవలస,మనం ప్రతినిధి :సమాజంలో ఉన్న అన్నివర్గాల ప్రజలకు ఆదివారం ఎంతో అవసరమని మున్సిపల్ చైర్‌పర్సన్ తమ్మినేని గీతఅన్నారు.హేపీ సండే సంధర్బంగా ప్రభుత్వఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గోన్న చైర్‌పర్సన్ మాట్లాడుతూ ఉద్యాగాలు చేస్తూన్న ప్రతీఒక్కరికి మానసిక ఉల్లాసంకల్గించేందుకు ఆనందం అవసరమని ఆనంద ఆదివారం సంధర్బంగాపాల్గోన్న చైర్‌పర్సన్ మాట్లాడుతూ ప్రతీ ఉద్యోగి తమవిదినిర్వాహణలో రోజంతా శ్రమపడి పలు అవస్దలు పడుతుంటారని,ఆదివారం శెవుదినం రావడం రోజంతాకష్టబడిన శ్రామికులుకుకొంతమేరకు శ్రమకు ఊరటకలగ డానికి తమ కుటుంబసభ్యులతో షికారుకి వెళ్లడానికి ప్రణాళిక లు వేసుకొంటారని, అలాంటప్పుడు అత్యవసర సేవలు కింద ఆదివారం నాడు పని చెబితే ఆ ఉద్యోగి పరిస్దితులు ఏలాఉంటాయో వర్ణించలేమని వాపోయారు.దీనిని దృష్టిలో ఉంచుకొని తాజాగా ప్రభుత్వం ఆనందాదివారం పేరిట తమ కుటుంబాలతో జరుపుకోవాలనే ఉద్దేశ్యంతో కార్యక్రమాలను రూపొందిం చందని ,దీనిని ప్రతీ ఉద్యోగి సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కమీషనర్ బొడ్డేపల్లి రాము,మేనేజర్ శ్రీనివాసరావు, కౌన్సిలర్‌లుజి.రాజ్యలక్ష్మి, రెడ్డిగౌరి, సాదు.సుప్రియ,కూన చిన్నమ్మడు, రామచం ద్రరావు,బి.లక్ష్మణరావు, ఐ.విశ్వనాధం లతో పాటు పట్టణ జన్మ భూమి కమిటీ సభ్యులు తమ్మినేని విద్యాసాగర్ ,రెడ్డి గౌరి,సాదు శివ, ము న్సిల్ అదికారులు, సిబ్బందితోపాటు విద్యార్థులు పాల్గోని సందడి చేసారు.

కొత్తసంవత్సర వేడుకలకు యువత సిద్ధం

ఆమదాలవలస,మనంప్రతినిధి:ఏడాది గడిచిపోయింది,కొత్త ఏడాది మరో కొద్దిగంటల్లో వాలిపోతుంది.కొత్తకేలండర్ గోడలకు వేలాడుతుంది.ఎన్నో ప్రత్యేకతలు సంతరించ ుకుంటూన్నకొత సంవత్సరానికి స్వాగతం పలికేందుకు యువత సన్నాహాలు చేస్తూన్నారు. రంగురంగుల రంగవల్లిలు తో అర్ధరాత్రి 12 గంటలకు కొత్త సంవత్సా రానికి స్వాగతం పలికేందుకు యువత పక్కాప్రణాళికలు సిద్ధం చేస్తూన్నారు.మార్కెట్‌లో దొరికే వివిద రకాలు పూలబొకేలుతోపాటు రంగవల్లికలు తో పాటు వివిద రకాల ముగ్గలు వేయడానికి రకరకాల రంగులు కొనుగోలు చేస్తూన్నారు.ముఖ్యంగా మహిళలు రకరకాల ఆలోచనలతో కొత్తసంవత్స రానికి స్వాగతం పలికేందుకు ఏర్పాట్లు చేస్తూన్నారు.స్వీట్లు దుఖాణాల,పూల కొట్లు అలాగే గ్రీటింగ్ కార్డు దుఖాణాలవద్ద ఏర్పాట్లు చేస్తూన్నారు.

ఉన్నతవారసత్వ సంపదను పరిరక్షించండి

విశ్వహిందూపరిషత్ అవగాహనా సదస్సులో వ్యక్తలు

ఆమదాలవలస,మనం ప్రతినిధి: భారతదేశం లో మెన్నత వారసత్వసంపదను పరిరక్షించు కోవలసిన భాధ్యత భారతీయులుగా మనందరిపై ఉందని జిల్లాఉపనిషన్ మందిరం ప్రముఖ నిష్టలనర్సిం వామూర్తి అన్నారు.ఆదివారం శ్రీసీతారామ కళ్యాణమండపంలో హిందూ ధర్మవైశిష్ట్యం, సాంస్కృతికసంప్రదాయ పరిరక్షణ కోసం అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సంధర్బంగా పాల్గోన్న ఆయన మాట్లాడుతూ ప్రపంచదేశాలలో భారతదేశానికి గొప్ప విశిష్టత కలిగిఉందని,ఎదుటవారిని గౌరవించడంలో భారతీయులకు ఎవరు సాటిలేరని,ధీర్ఘావయువు భారత్ ఉండాలని, హిందూధర్మ నియమాల ను,సనాతన ధర్మపున రుద్దరణకు అనేక హైందవ సంస్దలు కృషి చేస్తూన్నయని, విశ్వహిందూ ధర్మాలను పాటించవ లెనని కోరారు.డాక్టరు గుంపా శివప్రసాద్ ,ఎస్ ఫల్గుణరావు, జి.మోహనరావు, చంద్రశేఖర్ పట్నాయిక్, తదితరులు భారతదేశంన్ని ఔన్నిత్యాన్ని చాటిచెప్పారు. ఈ సమావేశంలోబిజేపి నియోజకవర్గ ఇన్‌చార్జు పాతిన గడ్డెయ్య,పివి శ్రీనివాసరావు,విటి నాయుడు, ఎమ్. రాజేశ్వరరావు, చింతాడ రఘురాంస్వామి, అంపోలు రామాచా ర్యులు, భద్రం వేణుగోపాలస్వామి పాల్గోన్నారు.

నిబంధనల నీడలో ఎంజాయ్

విశాఖపట్నం క్రైం, మనం న్యూస్: నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా నగరంలోని ఎటువంటి ప్రమాదాలకు చోటులేకుండా నగర పోలీసులు ముందస్తు చర్యలు తీసుకున్నారు. ఒక వైపు ఎక్సైజ్ శాఖ రాత్రి 1గంట వరకు మద్యం విక్రయాలకు అనుమతులిచ్చి మద్యం ఏరులైపారేందుకు మార్గం చూపారు. ఇదే క్రమంలో మద్యం సేవించి వాహనాలు నడపకూడదని కఠినంగా నగర పోలీసులు వ్యవహారించారు. శనివారం, ఆదివారం రాత్రి పదిగంటలు దాటిన అనంతరం పోలీసులు 36 చోట్ల అన్ని సబ్ డివిజన్లలో ప్రత్యేక డ్రంక్ డ్రైవ్‌లు నిర్వహించారు. ఇదే సమయంలో శనివారం 321 మంది వాహన చోదకులపై అపరాద రుసుములు విధించి కేసులు నమోదు చేశారు. ద్విచక్రవాహనాలు సైలన్సర్ల శబ్దాలతో రహదారులపై చట్ట వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నా 150 వాహనాలపై అపరాద రుసుం విధించి సంబంధిత వాహనాలను సీజ్ చేసీనట్టు ట్రాఫిక్ ఏసీపీ కె.ప్రభాకర్ తెలిపారు. అదే విధంగా ఆదివారం రాత్రి నూతన సంవత్సర వేడుకల్లో పాల్గొన్న వాహనదారులపై కూడా పోలీసులు శనివారం జరిగిన రీతిలలోనే కొరడా ఝులిపించారు. దాదాపు 35 సెంటర్లలో దాడులు నిర్వహించి 1000కి పైగా కేసులు నమోదు చేశారు. అయితే వాహనదారుల నుండి పెద్ద ఎత్తున వ్యతిరేకతలు వినిపించాయి. ప్రభుత్వంలో భాగమైన ఎక్సైజ్ విభాగం మద్యం ఏరులై పారుస్తూ అర్ధరాత్రి వరకు అమ్మకాలు జరుపుతూ కాసులపంట పండించుకుంది. అయితే అక్కడ మద్యం సేవించి ఇంటికి ఎలా వెళ్లాలి. తమ వాహనాలపై ఇళ్ల కూత వేటు దూరంలో వున్నా పోలీసులు చట్టంలోనున్నా లొసుగులు ఆధారంగా చేసుకొని దాడులు నిర్వహించడం ఎంతవరకు సబబూ అందులోను నూతన సంవత్సర వేడుకల్లో ఈ విధంగా వ్యవహారించడం అధిక సంఖ్యకలిగిన ప్రజా వ్యతిరేకమని విమర్శలు గుప్పించారు. మరో పక్క తూర్పు ఏసీపీ పరిధిలోని వున్నా స్టార్ హెల్ల సాధారణ హెల్లు అన్ని కలిపి 15 తాత్కళిక డిజే(డిజిటల్ జాకీ, తాత్కలిక పబ్)లకు అనుమతులు మంజూరు చేశారు. అయితే బహిరంగ ప్రదేశాల్లో రాత్రి పదివరకు మాత్రమే అనుమతులు మంజూరు చేశారు. ఒక నిర్ధిష్ట ఇండోర్ ప్రదేశంలో ఏర్పాటు చేసుకుంటే మాత్రం రాత్రి 12 గంటల వరకు అనుమతులు మంజూరు చేశారు. ఏది ఏమైనా నిబంధనల నీడలో నూతన సంవత్సర వేడుకలు జరిగాయనడంలో పోలీసులు సఫలమయ్యారు. కాని ప్రజల నుండి పోలీసులు అతి చేస్తున్నారనే విమర్శలు వినిపించాయి. బీచ్ రోడ్డులోని యువత పెద్ద సంఖ్యలో చేరడంతో సిరిపురం నుండి జగదాంబా ఇటువైపు అప్పుఘర్, దక్షిణంవైపు కోస్టల్ బ్యాటరీ వరకు పూర్తీ స్థాయిలో ఆదివారం ట్రాఫిక్ స్థంబించిపోయింది. అయితే వాహన చోదకులపై ఉక్కుపాదం మోపిన పోలీసులు మాత్రం ఆదివారం పెద్దలు నిర్వహించిన కోడిపందేలు జోలికి వెళ్ళకపోడం ఆశ్చర్యకరంగా వుందని అంటే ప్రజాప్రతినిధులు అండదండలు వుంటే చాలు ఎటువంటి చట్టవ్యతిరేక పనులు చేసీన వారిపై చర్యలు తీసుకోవడం లేదని పోలీసుల తీరుపై సామాన్య ప్రజలు మండిపడ్డారు. ఈ క్రమం ఒక వైపుగానుంటే మరో వైపు నూతన వేడుకల్లో భాగంగా కొన్ని చోట్ల పుట్టినరోజులు జరుపుకున్నట్టుగా వేదికలు ఏర్పాటు చేసీ ఇంటిల్లిపాది సంబరాలు చేసుకున్నారు. ముగ్గులు ముచ్చట్లతో ఇంటిల్లిపాది ఆడవాళ్లు ఉత్సహాంగా పాల్గొన్నారు. ప్రశాంతంగా నూతన సంవత్సరంలోకి అడుగిడిన ఈ సందర్బంలో రాష్ట్రంలోని పాలు అమ్మకాల శాతం కన్నా మద్యం అమ్మకాలు ఎక్కువగా జరిగాయి. ఈ విషయంలో ప్రజల దగ్గర నుండి వివిధ రూపాల్లో డబ్బులు గుంజే విషయంలో రాష్ట ప్రభుత్వం సక్సెస్ అయిందని సామాన్య ప్రజలు చర్చించుకుంటున్నారు.



చక్కెర కర్మాగారంపై ప్రభుత్వ విధానం సరికాదు

తమ్మినేని అన్నంనాయుడు

ఆమదాలవలస, మనం ప్రతినిధి: ఆమదాలవలస లో సహకార చక్కెర కర్మాగారం విషయంలో ప్రభుత్వం విధానం సరికాదని,ఈ విధానంవల్ల ప్రజలకు తప్పుడుసంకేతాలు అందుతున్నాయని,దీనిని సరిదిదుకోపోతే తగిన మూల్యం చెల్లించుకోవలసి వస్తూందని లోక్‌సత్తా నియోజకవర్గం ఇన్‌చార్జు తమ్మినేని అన్నంనాయుడు ఆరోపించారు.ఆదివారం స్దానిక విలేకరులతో మాట్లాడుతూ ఆమదాలవలస చక్కెర కర్మాగారం గతంలో తెలుగుదేశం ప్రభుత్వం హాయాంలోనే మూతబడిందని,దీనిని స్దానిక ఎమ్మెల్యే కూన రవికుమార్ న్యాయస్దానానికి వెళ్లి న్యాయపోరాటం చేయడంవల్ల ఆశలు చక్కెర కర్మాగారంపై చిగురిస్తూంటే ఇటీవల పలువురు చక్కెర కర్మాగారం పై ప్రజలలో లేనిపోని అపోహలు సృష్టించడం వెనుక రాజకీయ ఎత్తుగడలో భాగమన్నారు.చక్కెర కర్మాగారం పై న్యాయస్దానం తీసుకున్న చర్యలేంటో,విదివిదానాలు పై చర్చించవలసి ఉందన్నారు. దీనిపై ప్రభుత్వం త్వరిత గతిన చర్యలు తీసుకోవాలని సూచించారు.

దినఫలం (జనవరి 1)

మేషం (అశ్విని, భరణి, కృత్తిక 1)

ఆధ్యాత్మిక చింతన పెరుగుతుంది. దేవాలయాల సందర్శనకు అవకాశం ఉంది. కొత్త సంవత్సరం బాగానే మొదలవుతుంది. ఆదాయం ఆశాజనకంగా ఉంటుంది. ప్రేమ వ్యవహారాలు ఫలిస్తాయి. వినోద కాలక్షేపం చేస్తారు.

వృషభం (కృత్తిక 2, 3, 4, రోహిణి, మృగశిర 1, 2)

ఉద్యోగంలో కొత్త బాధ్యతలు మీద పడతాయి.శని, గురు గ్రహాలు ప్రతికూలంగా ఉండడం వల్ల ప్రతి పనీ ఆలస్యంగా పూర్తవుతుంటుంది.వృత్తి ఉద్యోగాల్లో పరిస్థితులు అనుకూలంగానే ఉంటాయికానీ,ఇంటిపరిస్థితులేప్రతికూలంగా ఉంటాయి.

మిధునం (మృగశిర 3, 4, ఆర్ద్ర, పునర్వసు 1.2. 3)

కొత్త సంవత్సరం బాగానే ప్రారంభం అవుతుంది. సంతానం నుంచి శుభ వార్తలు వింటారు. ప్రేమలు ఫలిస్తాయి. పెళ్లి కుదిరే అవకాశం ఉంది. సమీప బంధువులొకరి ఆరోగ్యం ఆందోళన కలిగిస్తుంది. పనులలో ఆటంకాలు ఎదురవుతాయి.

కర్కాటకం (పునర్వసు 4, పుష్యమి, ఆశ్లేష)

కొత్త సంవత్సరం మిశ్రమ ఫలితాలతో ప్రారంభం అవుతుంది. స్థాన చలనానికి అవకాశం ఉంది. ఆదాయం బాగానే ఉంటుంది. స్నేహితుల మీద డబ్బులు ఖర్చులు చేస్తారు. బంధువులు ముఖం చాటేస్తారు. మీ ఆరోగ్యం నిలకడగానే ఉంటుంది.

సింహం (మఖ, పుబ్బ, ఉత్తర 1, 2, 3)

కొత్త సంవత్సరం కొన్ని ప్రతికూలతలతో ప్రారంభం అవుతుంది. ఆదాయానికి, ఆరోగ్యానికి లోటు ఉండదు. ఇంటా బయటా ఒత్తిడి పెరుగుతుంది. తోబుట్టువులతో విభేదాలు తలెత్తవచ్చు. విందులు వినోదాల్లో పాల్గొంటారు.

కన్య (ఉత్తర 4, హస్త, చిత్త 1, 2)

కొత్త సంవత్సర ప్రారంభం బాగానే ఉంటుంది. ఆదాయం పెరుగుతుంది. అయితే ఖర్చులు పెరుగుతాయి. కోర్టు కేసులు పరిష్కారం అవుతాయి. ఉద్యోగంలో పని భారం పెరుగుతుంది. ఇంట్లో ఎవరితోనూ వాదోపవాదాలకు దిగకండి.

తుల (చిత్త 3, 4, స్వాతి, విశాఖ 1, 2, 3)

కొత్త సంవత్సరం ఫలితాలు మిశ్రమంగా ఉన్నాయి. ఇంట్లో పిల్లలతో కాలక్షేపం చేస్తారు. ఇల్లు కొనాలనే ఆసక్తి పెరుగుతుంది. ఉద్యోగంలో బదిలీ సూచనలున్నాయి. బాధ్యతలు పెరుగుతాయి. పెళ్లి సంబంధాలు కుదురుతాయి.

వృశ్చికం (విశాఖ 4, అనూరాధ, జ్యేష్ఠ)

కొత్త సంవత్సరంలో బంధుమిత్రులతో శుభ కార్యాల్లో పాల్గొంటారు. సంతానం నుంచి శుభ వార్తలు వింటారు. ఆదాయానికి మించి ఖర్చు పెరుగుతుంది. ఆర్థిక ఇబ్బందుల నుంచి గట్టెక్కుతారు. మానసిక ప్రశాంతత తగ్గుతుంది.

ధనస్సు (మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1)

కొత్త సంవత్సరం బాగానే ప్రారంభం అవుతుంది. అదనపు ఆదాయం కోసం ప్రయత్నాలు చేస్తారు. బంధు మిత్రుల రాకపోకలు ఎక్కువవుతాయి. ఇల్లు మారే సూచనలున్నాయి. ప్రమోషన్ వచ్చే అవకాశం ఉంది.

మకరం (ఉత్తరాషాఢ 2,3,4, శ్రవణం, ధనిష్ట 1,2)

కొత్త ఏడాది బాగానే ప్రారంభం అవుతుంది. నచ్చిన ఉద్యోగానికి మారతారు. ఖర్చులు ఆదాయంతో పోటీపడతాయి. ప్రేమ వ్యవహారాలు బెడిసికొట్టే అవకాశం ఉంది. పిల్లలు చదువుల్లో పురోగతి సాధిస్తారు. ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలి.

కుంభం (ధనిష్ఠ 3,4, శతభిషం, పూర్వాభాద్ర 1,2,3)

కొత్త సంవత్సరం బాగానే అనుకూలంగానే ప్రారంభం అవుతుంది. ఆదాయానికి, ఆరోగ్యానికి ఢోకా ఉండదు. ప్రమోషన్ రావొచ్చు. పెళ్లి బాజాలు మోగుతాయి.

మీనం (పూర్వాభాద్ర 4, ఉత్తరాభాద్ర, రేవతి)

కొత్త సంవత్సరం మిశ్రమ ఫలితాలతో ప్రారంభం అవుతుంది. వ్యాపారం లేదా స్వయం ఉపాధిలో ఉన్నవారికి ఇది అనుకూల సమయం. ఉద్యోగులకు ఆదాయ వ్యయాలు సమానంగా ఉంటాయి. పెళ్లి సంబంధాలు కుదురుతాయి.

కంట్రిబ్యూటరీ పెన్షన్ నష్టదాయకం

రద్దుచేసేంతవరకు దశలవారీ ఉద్యమం

9న పాత తాలుకా కేంద్రాల్లో ధర్నా

ఏపీసీపీఎస్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యుగంధర్

సంఘీభావం ప్రకటించిన యూటీఎఫ్

(మనం ప్రతినిధి శ్రీకాకుళం) ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు, కంట్రిబ్యూటరీ పెన్షన్ విధానంతో భవిష్యత్తు ఎంతో నష్టదాయకమని ఏపీసీపీఎస్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎల్.వి.యుగంధర్ ఆందోళన వ్యక్తంచేసారు. ఆదివారం స్థానిక ఎన్‌జీఓ రెలో ఏపీసీపీఎస్ ఉద్యోగుల సంఘం సమావేశం అనంతరం నూతన కార్యవర్గ ఎన్నిక జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా హాజరై ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆశిస్తున్నట్లు సీపీఎస్ పెన్షన్ విధానం రద్దుతో ప్రభుత్వంపై ఆర్ధిక బారం పడుతుందని భావిస్తుందని ఇది ఏమాత్రం ఆర్ధిక బారం కాదన్నారు. పెన్షన్ సాధన సమితి ఆధ్వర్యంలో ఈనెల 9వతేదీన అన్ని పాత తాలుకా కేంద్రాల్లో ధర్నా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని సీపీఎస్ రద్దుచేసేంతవరకు ప్రభుత్వ విధానాలపై దశలవారీ ఉధ్యమం చేపడతామన్నారు. అనంతరం ఏపీసీపీఎస్ ఉద్యోగుల సంఘం జిల్లా నూతన కార్యవర్గ ఎన్నిక జరిగింది. గౌరవ అధ్యక్షులు యు.కేశవరావు, అధ్యక్షునిగా జి. భాస్కరరావు, ప్రధాన కార్యదర్శిగా చల్లా దుర్గాప్రసాద్,తోపాటు జె. సంతోష్‌కుమార్ , రత్నాకుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షునిగా పి. మురళి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా కె. మోహన్ ఉపాధ్యక్షులుగా ఎర్రన్నాయుడు, పి. తేజేశ్వరరావు, గోవిందరావు, తిరుమలరావు తదితరులు ఎన్నికయ్యారు. మహిళ కార్యవర్గ అధ్యక్షునిగా ఎ. అరుణకుమారి , ఉపాధ్యక్షునిగా డి. లక్ష్మీపార్వతి, పి. యశోద, కార్యదర్శిగా కె. షర్మిల, సుజాతలు ఎన్నికైనట్లు ఏపీసీపీఎస్ సంఘ ప్రతినిధులు తెలిపారు. ఈ సమావేశానికి యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి గొంటి గిరిధర్ తదితరులు హాజరై సంఘీబావం ప్రకటించారు. అదేవిధంగా విజయనగరం జిల్లా ఏపీసీపీఎస్ గౌరవ అధ్యక్షులు ఎస్. పద్మవిభూషణ్, అసిస్టెంట్ కమీషనర్ , స్టేట్ టాక్స్ ఆఫీసర్ లు పాల్గొన్నారు.



సీపీఎస్ ఉద్యోగుల సమావేశం

సిటిజన్‌ఫోరంకు జవసత్వాలు కల్పిస్తా

సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం

నూతన అధ్యక్షునిగా మురళి మోహనరావు ఏకగ్రీవం

(మనం,ప్రతినిధి శ్రీకాకుళం) సిటిజన్ ఫోరం నూతన అధ్యక్షునిగా పట్టణానికిచెందిన న్యాయవాది యెరుకోళ మురళిమోహన్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం స్థానిక ప్రైవేటు హెటల్‌లో నిర్వహించిన సమావేశంలో ఈ మేరకు మురళి మోహనరావును ఏకగ్రీవంగా సిటిజన్ ఫోరం అధ్యక్షునిగా ఎన్నుకున్నారు. శ్రీకాకుళం నగర పాలక సంస్థ పరిధిలో అన్ని వార్డుల్లోనూ ప్రధాన సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి సామాజిక బాధ్యతగా సిటిజన్ ఫోరం ఖృషిచేస్తుందన్నారు. సభ్యులంతా తనపై ఉంచిన బాధ్యతను విశ్వాసాన్ని తూచాగా పనిచేస్తానని వివరించారు. అందరినీ సమన్వయంచేసుకొని సిటిజన్ ఫోరం మరింత మెరుగైన రీతిలో సేవలందించేలా ప్రజలపక్షాన నిలుస్తామన్నారు. అన్ని వార్డుల్లో మౌళిక సదుపాయాలు డ్రైనేజీల ఏర్పాటు, వేసవిలో తాగునీటి తలెత్తకుండా ముందు జాగ్రత్త చర్యలు అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేయడం తదితర అంశాలకు ప్రాధాన్యత ఇస్తామన్నారు. ప్రభ/త్వ సంక్షేమ పథకాలు బడుగు, బలహీనవర్గాలకు మరింత చేరువ చేసే దిశగా సిటిజన్ ఫోరం అధ్యక్షునిగా కృషిచేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా పూర్వ అధ్యక్షులు బరాటం కామేశ్వరరావును, గౌరవ అధ్యక్షులుగానూ, సిటిజన్ ఫోరం నూతన ప్రధాన కార్యదర్శిగా పంచాది పాపారావును కోశాధికారిగా నటుకుల మోహన్‌ను వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఎం. ఆదినారాయణ మూర్తిని , వర్కింగ్ కార్యదర్శిగా పొందూరు అప్పారావు, జి.నర్సునాయుడలను ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో వి. జగన్నాధంనాయుడు, రాధాప్రసాద్ ప్రొఫిసర్ డి. విష్ణుమూర్తి తదితరులు పాల్గొన్నారు.



సిటిజన్ ఫోరం నూతన అధ్యక్షునిగా మురళి మోహనరావు

జన్మభూమిలో బోయ వాల్మీకుల చేర్పుపై వ్యతిరేక తీర్మానానికి డిమాండ్

గూడెంకొత్తవీధి, డిసెంబరు 30, మనంన్యూస్ : బోయ వాల్మీకులను ఎస్టీ జాబితాల్లో చేర్చేందుకు ప్రయత్నిస్తున్న ప్రభుత్వ చర్యలకు నిరసనగా ప్రజాప్రతినిధులు జన్మభూమి కార్యక్రమంలో వ్యతిరేక తీర్మాణాలు చెయ్యాలని సీపీఐ అనుబంధ ఏపీ గిరిజన సమాఖ్య జిల్లా కార్యదర్శి మొట్టడం రాజుబాబు, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు సుంకరి విష్ణుమూర్తిలు డిమాండ్ చేశారు. శనివారం వారు స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ గిరిజనులకు ప్రత్యేక సాంప్రదాయాలు ఉన్నాయన్నారు. అభివబుద్ధి చెందిన తెగలను ఎస్టీల జాబితాలో చేర్చడం వల్ల నష్టమే జరుగుతుందన్నారు. ఓటుబ్యాంకు కోసం గిరిజన తెగలను నాశనం చెయ్యవద్దని సూచించారు. ముఖ్యంగా ఉపాదిహామీ పథకంలో అవినీతి పెచ్చుమీరుతోందన్నారు. ఉపాది పేరుతో అక్రమార్కులు ప్రభుత్వ సొమ్మును కాజేస్తున్నారని వాపోయారు. ఇలా గూడెంకొత్తవీధి మండలంలో మరుగుదొడ్లు, పంటకుంటలు, ఇంకుడుగుంతల పేరుతో రూ. 1.45కోట్లు స్వాహా చేశారన్నారు. దీనికి సంబందించి గుత్తేదారులకు అడ్వాన్సు పేమెంట్లు ఇచ్చిన అధికారులు, గుత్తేదారులు, బాధ్యులైన సిబ్బందిపైనా కేసులు నమోదు చేసి ప్రభుత్వ సొమ్ము తిరిగి వచ్చేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేకుంటే ఆందోళన చేస్తామన్నారు.



వాతావరణానికి అనుకూలమైన పంటల సాగుతో మేలు

గూడెంకొత్తవీధి, డిసెంబరు 30, మనంన్యూస్: గిరిజన ప్రాంతం వాతావరణానికి అనుకూలమైన పంటలను సాగు చేయడం ద్వారా మేలు జరుగుతుందని చింతపల్లి ఎన్‌జీ రంగా వ్యవసాయ పరిశోధనాస్థానం శాస్త్రవేత్త డా. దేశగిరి శేఖర్ తెలిపారు. శనివారం జీకేవీధి మండలంలోని పరిశోధనాస్థానం దత్తత తీసుకున్న అసరాడ గ్రామ ంలో రైతులకు సమగ్ర వ్యవసాయ విధానాలపై అవగాజన కల్పించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ కొత్త పంటల సాగు చేసే ముందు కనీస అవగాహన లేకపోతే నష్టాలు వస్తాయన్నారు. ఏ ప్రాంతంలో సాగు చేస్తామో అక్కడి వాతావరణం, భూసారం వంటి వివరాలు పంటలకు సరిపోతాయో లేదో స్పష్టం చేసుకున్న తరువాతే పంటల సాగు చేపడితే మంచిదన్నారు. శాస్త్రవేత్తల సలహాలు, సూచనలను స ద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్య క్రమంలో చింతపల్లి ఆర్‌ఏఆర్‌ఎస్ శాస్త్రవేత్తలు డా. శివకుమార్, డా. ఎన్ రమేష్‌నాయక్, కె. విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

యారాడలో తెదేపా ఆత్మీయుల కలయిక

గాజువాక: మనం న్యూస్: ఇంటింటా తెలుగుదేశం పార్టీ కార్యక్రమాన్ని గాజువాకలో ఘనంగా నిర్వహించిన కార్యకర్తలకు, నాయకులకు ధన్యవాదాలు తెలియ జేస్తున్నట్లు గాజువాక శాసన సభ్యులు పల్లా శ్రీనివాసరావు తెలిపారు. కార్యక్రమంలో భాగంగా ఆదివారం యారాడలో గాజువాక నియోజక వర్గ తెలుగుదేశం పార్టీ సభ్యులు ఆత్మీయుల కలయిక ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో ఉన్న 15 వార్డులకు చెందిన తెదెపా మాజీ కార్పోరేటర్లు, వార్డు అధ్యక్షులు, కార్యదర్శులు, క్రియాశీలక కార్యకర్తలు, తెదెపా అభిమానులు, కార్యకర్తలు పాల్గొని ఒకరికొకరు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియ జేసుకోవడమే కాకుండా వారి వారి సమస్యలను ఎమ్మెల్యే పల్లా దృష్టికి తీసుకుని వెళ్ళారు. గాజువాకలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను కార్యకర్తలకు వివరించారు. జనవరి 2 నుండి జరగనున్న జన్మభూమి కార్యక్రమాలను పండుగలా నిర్వహించాలని కార్యకర్తలకు సూచించారు. అనేక ఏళ్ళుగా పరిష్కారం కాని అనేక సమస్యలను పరిష్కరించడం జరిగిందని, గంగవరం జట్టీ నిర్మాణ సమస్యకూడా త్వరలో పరిస్కారం కానున్నదని తెలిపారు. కార్యకర్తలు ఐక్యమత్యంగా ఉండి నియోజక అభివృద్ధికి సహకరించాలని, ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందేవిధంగా ప్రతీ వార్డులో అధ్యక్షులు, కార్యదర్శులు ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ఆత్మీయులు కలయిక అనేది ఎంతో విలువలతో కూడిన సమావేశమని ఆయన తెలిపారు. స్థానిక సమస్యలు చర్చించుకునేందుకు చక్కని వేదికగా ఉంటుందని ఆయన అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పోరేటర్లు, వార్డు, నియోజక వర్గం, జిల్లా, రాష్ట్ర స్థాయి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పల్లా

బోయ వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చడాన్ని అడ్డుకోండి

విశాఖ పార్లమెంటు సభ్యుడు హరిబాబుకు వినతి పత్రం సమర్పణ

పాడేరు, మనం ప్రతినిధి: బిసి కులంలో ఉన్న బోయ వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేరుస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తీసుకున్న నిర్ణయాన్ని అడ్డుకోవాలని విశాఖపట్నం పార్లమెంటు సభ్యులు కంభంపాటి హరిబాబును కోరుతూ ఆదివాసీ రిజర్వేషన్ పరిరక్షణ పోరాట సమితి కన్వీనర్ రామారావు దొర, కోకన్వీనర్లు తమర్భ నరసింగరావు, జి.రాంగోపాల్, ఎల్.బాస్కరరావు, ఎమ్.సింహాచలం, ఎల్.చిట్టిబాబు, బి.కరుణాకర్, వి.మోహనరావు వినతి పత్రం సమర్పించారు. ఆదివారం వీరు ఎంపిని కలసి తమ గోడు వెళ్లబుచ్చారు. బిసిఎ దెలో రిజర్వేషన్లు పొందుతూ



అభివృద్ధి చెందిన బోయ వాల్మీకి కులాలను షెడ్యూల్ తెగల జాబితాలో కలపడం మూలంగా స్థానిక గిరిజన తెగలు తీవ్రంగా నష్టపోతాయని వారు స్పష్టం చేసారు. ఈ ప్రక్రియను పార్లమెంటు సభ్యులుగా అడ్డుకోవాలని కోరారు. 1976 సంవత్సరములో లంబాడి, ఎరుకల, యానాది కులాలను ఎస్టీ జాబితాలో చేర్చినప్పటి నుండీ విద్య, ఉద్యోగ, ఉపాధి, రాజకీయ రంగాల్లో షెడ్యూల్ ప్రాంతాల ఆదివాసీలకు జరుగుతుందని వారు ఆవేదన వ్యక్తం చేసారు. తమకు జరుగుతున్న అన్యాయంపై ఇప్పటి వరకూ ఒక కమీషన్ వేయని పాలకులు ఇప్పటి వరకూ ఎస్టీ జాబితాలో ఉన్న 19 తెగల జనాభా కంటే రెండింతలు ఎక్కువ నాభా కలిగి ఉన్న బోయ వాల్మీకి కులాలను ఏవిధంగా ఎస్టీ జాబితాలో చేరుస్తారని వారు ప్రశ్నించారు. బోయ వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చడం ద్వారా ఆదివాసీల మనుగడకు ముప్పు తెచ్చే విధంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నందున పార్లమెంటులో అడ్డుకోవాలని వారు కోరారు.

జన్మభూమి సభలు కావు తెలుగుదేశం ప్రచార సభలు

అనకాపల్లి, మనం న్యూస్ : అధికార తెలుగుదేశం పార్టీ జన్మభూమి గ్రామ సభలను తమకు అనుకూలంగా ప్రచార సభలుగా మార్చుకుంటుందని అఖిలపక్ష నాయకులు విమర్శి ంచారు. స్థానిక కోడుగంటి భవనంలో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో వీరు మాట్లాడుతూ 2019లో జరుగనున్న ఎన్నిక లను దృష్టిలో పెట్టుకుని జన్మభూమి గ్రామసభల ద్వారా ప్రజలను మభ్యపెట్టే విధంగా సంక్షేమ పథకాల గురించి ఆపార్టీ నాయకులు మాట్లాడుతున్నారని అన్నారు. గతంలో జరిగిన జన్మభూమి గ్రామసభల్లో ఇచ్చిన వేలాది దరఖాస్తులకు ఇప్పటివరకూ అతీగతీ లేదని అన్నారు. ఇపుడు కూడా ప్రజలను మభ్య పెట్టే విధంగా కాకుండా వారికి మేలు జరిగేలా పార్టీలకు అతీతంగా ఈ సభలను నిర్వహించాలని అన్నారు. అర్హత కలిగిన లబ్దిదారులకు సంక్షేమ పధకాలు అందించాలని, అనర్హులకు జాబితాలలో చోటు కల్పించకూడదని అన్నారు. ఈ సమావేశంలో సీపీఐ సీనియర్ నాయకులు మళ్ల మాధవరావు, వైఎస్ భద్రం, సీపీఎం నాయకులు ఎ.బాలకృష్ణ, రైతు నాయకులు కోరిబిల్లి శంకరరావు, కనిశెట్టి సురేష్‌బాబు, బొట్టా చిన్నియాదవ్ తదితరులు పాల్గొన్నారు.

మహిళా పోలీస్ స్టేషన్‌కు 443 కేసులు

అనకాపల్లి, మనం న్యూస్ : ఈ ఏడాది మహిళా పోలీస్ స్టేషన్‌కు 443 కేసులు వచ్చినట్లు సీఐ ప్రసాదరావు తెలిపారు. వీటిలో 362 కేసులు కౌన్సిలింగ్ ద్వారా పరిష్కరించడం జరిగిందని అన్నారు. మరో 33 కేసులు పెండింగ్‌లో ఉన్నాయని అన్నారు. చట్టాల పట్ల మహిళలకు అవగాహన కల్పించేందుకు సుమారు 50 సదస్సులను వివిధ ప్రాంతాలలో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అలాగే విద్యార్థినులు ఈవ్‌టీజింగ్‌కు గురి కాకుండా పలు కళాశాలల్లో వారికి అవగాహన సదస్సులు నిర్వహించడం జరిగిందని అన్నారు. ఏ విద్యార్థిని అయినా ఈవ్ టీజింగ్ గురి అయితే లన దృష్టికి తీసుకురావాలని ఆయన కోరారు.

చెస్ పోటీల్లో జీకేవీధి బాలల ప్రతిభ

డివిజన్ స్థాయి చెస్ పోటీల్లో జీకేవీధి మండలంలోని చాపగెడ్డ, కస్తూర్బా విద్యార్థినీ, విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచారు. పాడేరులో డివిజన్‌స్థాయి సైన్స్‌ఫెయిర్ సందర్భంగా నిర్వహించిన చెస్ పోటీల్లో బాలికల విభాగంలో చాపగెడ్డ ప్రభుత్వ పాఠశాలకు చెందిన జి. చిన్నారి ప్రథమ స్థానంలో నిలవగా, జీకేవీధి కస్తూర్బా పాఠశాల విద్యార్థిని కనకదుర్గ ద్వితీయ స్థానంలో నిలిచారు. బాలుర విభాగంలో చాపగెడ్డ పాఠశాలకు చెందిన అజయ్ మూడవ స్థానంలో నిలిచారు. చెట్టు ప్రాముఖ్యతను వివరిస్తూ గూడెంకొత్తవీధి గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమోన్నత పాఠశాల 9వతరగతి విద్యార్థినిలు ప్రదర్శించిన చెట్టమ్మ నబుత్యం ప్రథమ బహుమతి సాధించారు. వీరందరికీ పాడేరు ఐటీడీఏ పీఓ రవిసుభాష్, గిరిజన సంక్షేమశాఖ డీడీ విజయ్‌కుమార్‌లు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా విజయం సాధించిన బాల బాలికలను ఆయా పాఠశాలల యాజమాన్యం అభినందించింది.

ఉక్కు సిఎండి ప్రత్యేక పూజలు



గాజువాక: మనం న్యూస్: జీవియంసి 53వ వార్డులోగల క్రిపురం కాలనీలో గల శ్రీశ్రీశ్రీ కల్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా ఆదివారం విశాఖ స్టీల్ ప్లాంట్ సిఎండి పి మధుసూధన్ పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. మధుసూధన్‌కు ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం ఆలయ కమిటి సభ్యులతో సమావేశమైన సిఎండి ఆలయ విధి విదానాలు చేపడుతున్న పూజా కార్యక్రమాలను అడిగి తెలుసుకున్నారు. ఆలయ కమిటి సూచనలు తాము పాటించి ఆలయ అభివృద్ధికి తాము సహకరించనున్నట్లు ఆయన వారికి హామీ ఇచ్చారు. అనంతరం ఆలయకమిటి ఆధ్వర్యంలో ముద్రించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో మాజీ కార్పోరేటర్ గొర్లె వెంకినాయుడు, రాజు, శ్రీనివాసరాజు, కాశీరాజు, వరహాలబాబు, రమణ, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లేందుకు చక్కని వేదిక జన్మభూమి

తుమ్మపాల (అనకాపల్లి), మనం న్యూస్ : ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లేందుకు చక్కని వేదిక జన్మభూమి కార్యక్రమమని ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ అన్నారు. ఆదివారం తుమ్మపా లలో జరిగిన మండల స్థాయి నాయకులు, కార్యకర్తల సమావే శంలో ఆయన మాట్లాడుతూ జనవరి 2 నుంచి జరిగే జన్మభూ మి కార్యక్రమాన్ని ప్రతి కార్యకర్త ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని ఈ సభలను విజయవంతం చేయాలని కోరారు. జన్మభూమి కమిటీ ద్వారా అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందాలని అన్నారు. జన్మభూమి కమిటీలు చాలా శక్తివంతమైనవని, ఈ కమిటీల ద్వారా ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని అన్నారు. ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి ఈ కమిటీలు తీసుకువెళ్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కొణతాల వెంకటసావిత్రి, జెడ్పీటీసీ పల్లెల గంగాభవానీ, మండల టీడీపీ అధ్యక్షుడు పచ్చికూర రాము, సర్పంచ్ చదరం మహాలక్ష్మీనాయుడు, మండల పార్టీ నాయకులు కొణతాల శ్రీనివాసరావు, నడిపల్లి గణేష్, రొంగలి శ్రీరామమూర్తి, దంతులూరి రాజాబాబు, అధికార ప్రతినిధి గొర్లి శ్రీనివాసరావు, జిల్లా తెలుగురైతు ప్రధాన కార్యదర్శి పోల్నాటి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

విద్యా వికాసంపై కస్తూర్బా బాలికలకు శిక్షణ

గూడెంకొత్తవీధి, డిసెంబరు 31, మనంన్యూస్: బాలికల్లో విద్యావికాసం పొందేందుకు ప్రత్యేక శిక్షణ ఎంతో ఉపయోగపడుతుందని హైదరాబాద్‌కు చెందిన వ్యక్తిత్వ వికాస శిక్షకుడు మహర్షిసాగర్ తెలిపారు. ఆదివారం సర్వశిక్షాభియాన్ ఆధ్వర్యంలో గూడెంకొత్తవీధి కస్తూర్బా బాలికల విద్యాలంలో మనో విద్యా వికాసంపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలికలు సున్నిత మనస్కులని తెలిపారు. వారు ఏ సమస్యను అయినా ఎదుర్కొనేందుకు వ్యక్తిత్వ వికాసం తోడ్పడుతుందని తెలిపారు. ముఖ్యంగా ఎలా చదవాలి, సమాజంలో ఎలా మెలగాలి, విజయానికి ఏం చెయ్యాలో ఆయన బాలికలకు వివరించారు. ఈ కార్యక్రమంలో కస్తూర్బా పాఠశాల ప్రత్యేకాధికారిణి సూర్యకుమారి, ఉపాధ్యాయినిలు పాల్గొన్నారు.

గాజువాక అన్నివిధాలా అభివృద్ధి: ఎమ్మెల్యే పల్లా



గాజువాక: మనం న్యూస్ : ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతీ హామీనీ నెరవేరుస్తున్నట్లు స్థానిక శాసన సభ్యులు పల్లా శ్రీనివాసరావు తెలిపారు. కార్యక్రమంలో భాగంగా ఆదివారం 58వ వార్డులో దువ్వాడ ఫ్లైఓవర్ నుండి రాసాలమ్మ కాలనీ వరకూ 30 లక్షల రూపాయలతో వేయనున్న ప్లాస్టిక్ మిక్సింగ్ బిటి రోడ్డును నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజక వర్గాన్ని అన్నివిధాలా అభివృద్ధి చేసిన ఘనత తెలుగుదేశం ప్రభుత్వానిదేనని ఆయన తెలిపారు. ఇప్పటికే వందల కోట్ల రూపాయల పనులు పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈఈ నాగేశ్వరరావు, ఎఈ సింహాద్రి, ఎన్ సూర్యనారాయణ, వడిశె కనకరాజు, శ్రీను, గణేష్, సాయి, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

కొత్తపల్లి జలపాతాల్లో పర్యాటకులు తాకిడి



జి.మాడుగుల, మనం న్యూస్: మండలంలోని కొత్తపల్లి జలపా తాలల్లో పర్యాటకులు జలకాడులాడుతూ ఎంతో ఎంజాయ్ చేశారు.ఆదివా రం, 2017వ సంవ త్సరం ఆఖరి రోజు కావడంతో మైదాన ప్రాంత పర్యాటకలతో చుట్టుపక్కల గ్రామాల్లో నుండి వచ్చిన వారితో ఆ ప్రాంతమంతా ఎంతో జనసంద్రంగా మారింది దీంతో అక్కడ ఉన్న పార్కింగ్ స్థలాలన్ని పర్యాటక వాహనాలు తో కిక్కిరిసిపోయాయి. దీంతో అక్కడకి వచ్చిన వాహనాలు రోడ్ల పైనే వాహనాలుని నిలిపివేశారు దాంతో పాడేరు నుండి అటువైపు వెళ్లే వాహనాలు పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అలాగే ద్విచక్రవాహనం పై ప్రయాణం చేసేవారు కాస్త ఒళ్ళు దగ్గర పెట్టుకుని ప్రయాణం చేయకపోతే ఏదొక ప్రమాదం సంభవించక తప్పదని చెప్పవచ్చు.అలాగే న్యూ వేడుకల్ని ఇక్కడ జరుపునే వారు అన్నీ హంగామాలు సమకూర్చుకొని రావడం కనిపించింది. ఇక్కడ కి వచ్చిన పర్యాటకులు ఆడ, మగ తేడా లేకుండా ఇక్కడ ఎంతో ఎంజాయ్ చేశారు.అలాగే కొన్ని సౌకర్యాలు లేక పర్యాటకులు కొంత అసహనం గురై రాత్రి సమయంలో కొన్ని ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని మనంన్యూస్ ప్రతినిధితో చెప్పారు.ఇప్పటికే కొన్ని సమస్యలు చక్కబడి కొంత మెరుగైందని ఇంకా వాటర్,మరుగుదొడ్ల సమస్య కొంత ఇబ్బందిగా ఉందని అంటున్నారు. దీనిపై ఉన్నతాధికారులు, ప్రజా ప్రతినిధులు దష్టి సారించి మరింత అభివద్ధి చేయాలని పలువురు కోరుతున్నారు.

దారి తప్పిన ట్రెక్కింగ్



సింహాచలం, మనం న్యూస్: సింహాచలం కొండపైకి సీతమ్మధార నుంచి ఆదివారం ఉదయం ట్రెక్కింగ్‌కు బయలుదేరిన ఆరుగురు విద్యార్థులు తప్పిపోవడం ఉత్కంఠ రేపింది. సుమారు 20 మంది ఆర్.ఎస్.ఎస్ కార్యకర్తలుగా పనిచేస్తున్న విద్యార్థులు ట్రెక్కింగ్‌కు వెళ్లారు. 14 మంది కొంత దూరం వచ్చిన తర్వాత ఉండిపోగా మిగిలిన ఆరుగురు సింహచలం హిల్‌టాప్ రోడ్డుకు ఉదయం 10 గంటలకు బయలుదేరి కొండ ప్రాంతం సుమారు 300 మీటర్లు ఎత్తు ప్రయాణం చేసి, ఆ తర్వాత వారికి ఎటు వెళ్లాలో తెలియక అడవిలో చిక్కుకున్నారు. చిక్కుకొన్న వారిలో దార్ల సందీప్‌వర్మ (20), కె. వెంకట్ (24) బెహరా సందీప్ (15), పురోతు దినేష్, సురేష్, చిరంజీవి వీరు మధ్యాహ్నం ఒంట గంట సమయంలో దిక్కుతోచని పరిస్థితుల్లో ఎటు వెళ్లాలో తెలియక అయోమయం పరిస్థితిలో మిగిలిపోయారు. అటవీ ప్రాంతం కావడంతో వారి వద్ద ఉన్న ఫోన్లు కూడా పనిచేయలేదు. వేరే మార్గంలో వెళ్లిన విద్యార్థులు ఎంతసేపటికీ రాకపోవడంతో తోటి విద్యార్థులు విశాఖ ఉత్తర ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు సోదరుడు మురళీ మనోహర్‌కు సమాచారం అందజేశారు. వెంటనే ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు సీపీ యోగానంద్, జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్‌లకు సమాచారం ఇచ్చారు. తప్పిపోయిన వారి ఆచూకీ కోసం 60 మంది పోలీసులతో కూంబింగ్ పార్టీని ఏర్పాటు చేసి సింహాచలం కొండపై జల్లెడ పట్టారు. మరోవైపు నేవీ అధికారులకు కూడా సమాచారం ఇచ్చి హెలికాప్టర్ ద్వారా గాలింపు చేపట్టారు. ఎట్టకేలకు కొండపై చిక్కుపోయిన విద్యార్థులను పోలీసులు గుర్తించి క్షేమంగా తీసుకురావడంతో అంతా వూపిరి పీల్చుకున్నారు. డీసీపీ ఫకీరప్ప ఆధ్వర్యంలో పోలీసులు గాలింపు చేపట్టారు. ఈ రిస్క్ టీంలో సింహాచలం దేవస్థానం ఇఓ రామచంద్రమోహన్ స్వయంగా ఘటనా స్థలంకు చేరి సహాయ, సహకారాలను అందించారు. అదేవిధంగా గోపాలపట్నం సీఐ వైకుంఠరావు, ఎస్ఐలు పాల్గొన్నారు.

దిగుబడి రాక ...గిట్టుబాటు ధర లేక



కొయ్యూరు, మనంన్యూస్: ఎంతో శ్రమటోద్యూతూ విత్తనం నాటిన నుండి అవి మొలకెత్తి పెరిగి పంట పండి ఫలసాయం చేతీకొచ్చే వరకు రేయింబవళ్లు కంటి నిండా నిద్ర కడుపు నిండా తిండికి దూరమై ఉండి వ్యవసాయం చేసే కర్షక రాజులు నేడు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు దేశానికి అన్నం పెట్టే అన్నదాత లు నేడు తీవ్ర క్షోభకు గురవుతున్నారు అప్పు చేసీ దానితో పెట్టుబడులు పెట్టి వ్యవసాయం చేస్తున్న గిరి రైతులకు తరచూ ప్రక తి వైపరీత్యాలు కారణంగా మూడేళ్ళు నుండి కష్టాలు కడగండ్లే మిగులుతున్నాయి నేటికీ ఆ పరిస్థితి మారకుంఢా ఉంటుంది ఒక వైపు వాతావరణం సహకారం లేక అరకొర దిగుబడి తో తల్లడిల్లుతున్న గిరి రైతుకు ఆ వచ్చిన అరకొర దిగుబడి కు కూడా సరైన గిట్టుబాటు ధర లేకపోవడం మరింత కుంగదీస్తుంది పోనీ పంటను దాచుకుని మంచి ధర ఉండే సమయంలో విక్రయించుకుందామంటే ఏజెన్సీ లో ఎక్కడ శీతల గిడ్డంకులు లేకుండా పోయే....

విశాఖ మన్యం లో ఎక్కువ గా పండించే వరి ,టమాటా ,కాఫీ మరియు అపరాల పంటలయిన మినుములు ,పెసర్లు,బొబ్బర్లు ,కందులు మరియ బీన్స్ మొదలైన పంటలు ధరలు పతనం అవటంతో వ్యాపారులు రైతులు నుండి వీటిని తక్కువ ధరకు కొనుగోలు చేస్తున్నారు దీనిని వ్యాపారులు అధిక ధరకు అమ్ముకుంటున్నారు పండిన పంటను ఎక్కువ కాలం నిల్వ చేసుకుందాం అనుకుంటే శీతల గిడ్డంగులు సౌకర్యం లేదు గతంలో మార్కెట్ కమిటీలు ఆధ్వర్యంలో వాటిని ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదించారు కాని కార్యరూపం దాల్చలేదు ప్రస్తుతం మన్యంలో ఎక్కడా శీతల గిడ్డంగులు లేకపోవడం తో రైతులు తమ ఉత్పత్తులు ను నిల్వచేయటానికి అవకాశం లేకపోవడం తో తక్కువ రేటు కే వ్యాపారులు కు విక్రయిస్తున్నారు దీంతో రైతులు తీవ్ర స్థాయిలో నష్టం ను చవిచూడాలసి వస్తుంది అసలే రాక రాక కొద్దిగా వచ్చిన దిగుబడి కూడా తక్కువ ధర పలకడం తో రైతులు అప్పుల పాలవుతున్నారు ఈ నేపథ్యంలో శీతల గిడ్డంగులు ఉంటే ధర అధికంగా ఉన్నప్పుడు విక్రయించుకునే అవకాశం ఉంటుంది ఈ నేపథ్యంలో శీతల గిడ్డంగులు నిర్మించాలని ప్రజలు కోరుతున్నారు.

కోటి ఆశలు..కొత్త ఆశయాలు!!



(మనం న్యూస్‌బ్యూరో, శ్రీకాకుళం): కోటి ఆశలు..కొంగొత్త ఆశయాలతో జిల్లా ప్రజానీకం ముందుకు సాగుతోంది.సరికొత్త జీవితాలను ప్రారంభించాలని ఉవ్విళ్లూరుతోంది. అందుకు నూతన సంవత్సరాన్ని వేడుక చేసుకుంది. పాతజ్ఞాపకాలను నెమరు వేసుకుని..చెడును విడిచిపెట్టి..మంచిని పంచుకుని ముందుకు సాగాలని యోచిస్తోంది. సరికొత్త ఆలోచనలతో ప్రణాళికలు రూపొందించుకుంటోంది. 2018 సకల శుభాలివ్వాలని, జిల్లా ప్రగతి పథంలో పయనించాలని కోరుకుంటోంది. వ్యవసాయ, పారిశ్రామిక రంగంలో పురోగతి సాధించాలని, సంతోష సూచీలో ప్రథమ స్థానాన్ని కొనసాగించాలని కోరుకుంటోంది. విద్యా, వైద్య రంగాల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించి..మెరుగైన వైద్య సేవలు పొందాలని యోచిస్తోంది. అందుకు జిల్లా యంత్రాంగం తగిన ఏర్పాట్లు చేయాలని, ప్రతి పౌరుడికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తించేలా ప్రణాళికలు రూపొందించాలని విజ్ఞప్తి చేస్తోంది. ఇక జిల్లా ప్రజలంతా..ఒకరికొకరు పరస్పరం శుభాకాంక్షలు చెప్పుకున్నారు. బంధువులు, కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.

అట్టహాసంగా వేడుకలు..

ఆదివారం రోజంతా జిల్లాలో ఉత్సాహంగా గడిచింది. వివిధ క్యాలెండర్లు, డైరీల ఆవిష్కరణలో ప్రజాప్రతినిధులు, అధికారులు బిజీబిజీగా గడిపారు. ఇక ఈ ఏడాది వినూత్నంగా జిల్లా కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధతో వంశధార నిర్వాసితులకు చేయూనిచ్చే కార్యక్రమం చేపట్టారు. చలిపులి బారి నుంచి రక్షణ కల్పించేందుకు వీలుగా..వారికి దుప్పట్లను పంపిణీ చేశారు. ఎవరూ నూతన సంవత్సర కానుకలు తేవొద్దని..ఆ ఖర్చును నిర్వాసితుల కోసం చేయాలని కలెక్టర్ సూచించడంతో యంత్రాంగం అంతా ఆ దిశగా కదిలింది. దీంతో నిర్వాసితులు ఆనందం వ్యక్తం చేశారు. ఇక ఈ ఏడాది యువతకు, ప్రజలకు ఎటువంటి ఆంక్షలు లేకపోవడంతో ఉత్సాహంగా వేడుకలు జరపుకున్నారు. పూలబొకేలు, గ్రీటింగ్స్, స్వీట్లు, పండ్ల వ్యాపారం జోరుగా సాగింది. జిల్లా వ్యాప్తంగా సుమారు రూ.7 కోట్ల మేర వ్యాపారం సాగినట్టు వ్యాపార వర్గాలు చెబుతున్నాయి.

ఈ ఏడాది స్వర్ణయుగం కావాలి: కలెక్టర్

2018 స్వర్ణయుగం కావాలని కలెక్టర్ కె.ధనంజయరెడ్డి



ఆకాంక్షించారు. జిల్లా ప్రజలకు మేలు చేకూరాలని కోరారు. జిల్లాలో వంశధార, ఆఫ్‌షోర్ ప్రాజెక్టులు పూర్తి కానున్నాయని, మడ్డువలస, నారాయణపురం ఆనకట్టల నుంచి కూడా పూర్తి స్థాయిలో నీరు అందజేసే మూడు పంటల దిశగా జిల్లాను నడిపిస్తామని ఆయన చెప్పారు. ఈ ఏడాది అన్నదాత సంవత్సరం కావాలన్నారు.

మరింత ప్రగతి పథంలో నడిపిస్తా: ఎంపీ రామ్మోహన్

జిల్లాను మరింత ప్రగతి పథంలో నడిపిస్తానని పార్లమెంట్ సభ్యుడు కింజరాపు రామ్మోహన్ నాయుడు అన్నారు. కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి జిల్లాకు సరికొత్త ప్రాజెక్టులు తెస్తానన్నారు. జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

మంత్రులు అచ్చెన్న, కళా, విప్ రవికుమార్ శుభాకాంక్షలు


జిల్లా ప్రజలకు రాష్ట్ర మంత్రులు కింజరాపు అచ్చెన్నాయుడు, కళా వెంకటరావు, ప్రభుత్వ విప్ కూన రవికుమార్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అంతా సుఖసంతోషాలతో గడపాలని, పంటలు బాగా కలిసిరావాలని కోరారు.

మాజీ మంత్రి ధర్మాన శుభాకాంక్షలు

జిల్లా ప్రజానీకం అంతా సుఖసంతోషాలతో నూతన సంవత్సరంలోకి అడుగుపెట్టాలని మాజీ మంత్రి ధర్మాన ప్రసాదరావు, వైసీపీ నేతలు తమ్మినేని సీతారాం, రెడ్డి శాంతి కోరారు. అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అలాగే..పార్టీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాదయాత్ర మరింత విజయవంతం కావాలని ఆకాంక్షించారు.



గతం గడిచింది...నూతన మొచ్చింది..!














(మనం న్యూస్–విజయనగరం ప్రతినిధి): ఒక్క క్షణం..ఒక్క నిమిషం..ఒక గంట..ఇరవై నాలుగు గంటలు..ఒక్క రోజు..ఒక్క నెల..ఒక్క వార్షికం..ఇదీ గడిచిపోయిన 2017 గతం. ఒక్క క్షణంతో మొదలైన గత ఏడాది, జిల్లా ప్రజానీకానికి ఎన్నో మధుర, చేధు జ్ఞాపకాలను మిగిల్చింది. అధికార యంత్రాంగం ఎన్నో సవాళ్లను ఎదుర్కొంది. వాటిల్లో కొన్ని సార్లు సత్ఫలితాలను సాధించింది. మరికొన్ని సార్లు అపజయాలను చవిచూసింది. జిల్లా రాజకీయ అవనిలో ఎంతో మంది రాజకీయ నాయకులు, ప్రజా ప్రతినిధులు కొన్ని అనుకూలతలను చవి చూశారు. మరికొన్ని ప్రతికూలతలను అనుభవించారు. అయితే వీరంతా గడిచిన గతంలోని మధుర క్షణాలను పదిలపరచుకుంటూ, చేధు అనుభవాలకు వీడ్కోలు పలుకుతూ కోటి ఆశలతో కొత్త సంవత్సరంలోకి అడుగిడుతున్నారు. ఈ సందర్భంగా అన్ని వర్గాల వారికి ఈ నూతన వత్సరం మరింత మంచిని కలిగించాలని ఆశిస్తూ ‘‘మనం’’ చెబుతోంది శుభాకాంక్షలు.

ప్రశాంతతకు చిరునామా విజయనగరం జిల్లా. ఇక్కడి ప్రజలు శాంతికాముకులు. కొన్ని రంగాల్లో వెనుకబాటుతనంలో ఉన్నా..సహనం, ఓర్పు, నేర్పు ఇక్కడి ప్రజలకే సొంతం. ప్రజా సంక్షేమానికి కృషి చేసే అంకిత భావం కలిగిన ప్రజా ప్రతినిధులు, నాయకులే ఇక్కడి ప్రజలకు ఆరాధ్యులు. ఉన్నత వ్యక్తిత్వం కలిగిన ఉన్నతాధికారులే ఈ జిల్లా ప్రజానీకానికి మార్గదర్శకులు. జిల్లా అభివృద్ధికి ఆహార్నిషలు శ్రమించే అధికార యంత్రాంగం ఇక్కడి ప్రజల సొంతం. ప్రజలకు మంచి చేయాలని పరితపించే కేంద్ర మంత్రి, రాష్ట్ర మంత్రి జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించడానికి చేస్తున్న కృషి నిరుపమానం. వారి ఆశయాలకు అనుగుణంగా పాలనను ముందుకు తీసుకు వెళ్తున్న జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీల సేవలు ఆదర్శప్రాయం. పాలనలో వారికి సహకరిస్తూ అలుపెరుగని కసరత్తు చేస్తున్న అధికార యంత్రాంగం పనితీరు అభినందనీయం. నిరంతరం ప్రజల మధ్య ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న ప్రజా ప్రతినిధుల కృషి హర్షనీయం. పాలనలో తప్పొప్పులను భేరీజు వేస్తూ, అవసరమైన తోడ్పాటును అందిస్తున్న రాజకీయ పార్టీల సహకారం శుభ సూచకం. అంతిమంగా వీరందరి లక్ష్యం ప్రజా సంక్షేమం కావడం శుభ పరిణామం. అది ఈ జిల్లా ప్రజానీకం చేసుకున్న అదృష్టం. ఇలా అన్ని వర్గాల పరస్పర సహకారం, తోడ్పాడుతో గడచిన ఏడాది ఎన్నో మంచి పరిణామాలను చవిచూశారు ఇక్కడి ప్రజలు. పాలనలో పారదర్శకతను కోరుకుంటున్న ప్రజలు కొత్త ఏడాదిలో అవినీతి రహిత పాలనను ఆశిస్తున్నారు. ఉపాధిని కోరుకుంటున్నారు. విద్య, వైద్య, ప్రాథమిక రంగానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని ఆకాంక్షిస్తున్నారు. జిల్లాను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్లాలని నేతలను, అధికార యంత్రాంగాన్ని వేడుకుంటున్నారు. అయితే ప్రజల ఆకాంక్షలకు తగ్గట్టుగానే గడిచిన ఏడాది కంటే ఈ కొత్త ఏడాదిలో మరింత ఫలవంతమైన పాలనను అందించడానికి పాలకులు, అధికారులు ప్రణాళికలు రూపొందిస్తున్నారు. నీతి అయోగ్ న్యూ ఇండియా –2022 మిషన్‌లో విజయనగరం జిల్లాను ఎంపిక చేసింది. కొత్త ఏడాదిలో జిల్లా ప్రజలకు ఇదొక గొప్ప సువర్ణావకాశంగా చెప్పుకోవచ్చు. ప్రజల ఆకాంక్షలకు తగ్గట్టుగా న్యూ ఇండియా మిషన్‌లో కూడా విద్య, వైద్య, ప్రాథమిక రంగాలతో పాటు జీవన ప్రమాణాలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అధిక ప్రాధాన్యత ఇచ్చే దిశగా ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. అది ఈ కొత్త ఏడాది నుంచే మొదలు కాబోతోంది. అందులో భాగంగా వార్షిక లక్ష్యాలను నిర్ధేశించుకొని, వాటిని చేరుకోవడానికి అవసరమైన చర్యలను గురించి నివేదికలు రూపొందించి జనవరి 20 నాటికి అందించడానికి అధికార యంత్రాంగం తీవ్రంగా కృషి చేస్తోంది. అది పూర్తి స్థాయిలో అమలు జరిగితే జిల్లా వెనుకబాటుతనం నుంచి బయట పడి అభివృద్ధి వైపు అడుగులు పడే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. మరో వైపు కేంద్ర మంత్రి ఆశోక్ గజపతిరాజు చొరవ వల్ల జిల్లా కేంద్రం విజయనగరంతో పాటు జిల్లాకు పలు కొత్త రహదారుల నిర్మాణాలు కూడా ఈ ఏడాదిలోనే మొదలు కానున్నాయి. దీంతో ప్రజలు సుఖవంతమైన, సురక్షితమైన ప్రయాణం చేయడానికి వెసులుబాటు కలుగనుంది. అదేవిధంగా వందల కోట్ల రుపాయిలతో చేపట్టే తాగునీటి ప్రాజెక్టులు జిల్లాకు వచ్చాయి. దీంతో సుదీర్ఘ కాలంగా పట్టిపీడిస్తున్న తాగునీటి సమస్య చాలా వరకు తీరే అవకాశాలున్నాయి. ప్రజారోగ్యాన్ని పట్టి పీడిస్తున్న బహిరంగ మల విసర్జన అనే దురాచారాన్ని రూపు మాపేందుకు కలెక్టర్ వివేక్ యాదవ్ నేతృత్వంలో జరుగుతున్న స్వచ్ఛ ఉద్యమం ఈ ఏడాది ఫిబ్రవరి 15 నాటికి పూర్తయితే, జిల్లా శతశాతం ఓడిఎఫ్‌గా మారబోతోంది. దీనివల్ల ప్రజారోగ్యం మెరుగుపడేందుకు తొలి అడుగులు పడతాయి. గిరిజన ప్రాంతాల్లో 2016లో అత్యధికంగా నమోదైన మలేరియా మరణాలు సవాల్‌గా నిలిచాయి. దీంతో వాటి నియంత్రణకు ఐటీడీఏ పీవో డాక్టర్ లక్ష్మీశా నేతృత్వంలో అక్కడి అధికార యంత్రాంగం చేసిన కృషి వల్ల గతేడాది ఒక్క మలేరియా మరణం కూడా నమోదు కాకపోవడం ఐటీడీఏ పనితీరుకు ఉదాహారణగా చెప్పుకోవచ్చు. ఈ కొత్త ఏడాది కూడా ఇంకా అంతకంటే మెరుగైన చర్యలు చేపట్టడానికి యంత్రాంగం కృషి చేస్తోంది. మరో వైపు జిల్లా ఎస్పీ పాలరాజు నేతృత్వంలో జిల్లా పోలీస్ శాఖ రోడ్డు ప్రమాదాల నియంత్రణకు, విచ్చలవిడి మద్యపాన నియంత్రణకు చేస్తున్న కృషి సత్ఫలితాలను యిస్తోంది. అదేవిధంగా మహిళలు, వృద్ధులు, విద్యార్థుల కోసం పోలీస్ శాఖ ప్రత్యేక బాధ్యత భావించి చేపట్టిన సంస్కరణలు కూడా రానున్న కాలంలో మరింత మంచి ఫలితాలను యిస్తానడంలో ఎటువంటి సంధేహం లేదు. ఈ క్రమంలో అధికార యంత్రాంగానికి తగిన సహాయ సహాకారాలు అందించడానికి పాలకులు, ప్రజా ప్రతినిధులు, రాజకీయ పార్టీలు తమ వంతు సహాకారాన్ని అందిస్తే నూతన వత్సరంలో మరింత ఫలభరితమైన పాలనను జిల్లా ప్రజానీకం చవిచూస్తుందనడంలో ఎటువంటి సందేహం లేదు.




అప్పన్న సన్నిధిలో ప్రముఖులు




సింహాచలం, మనం న్యూస్: పవిత్ర పుణ్యక్షేత్రమై శ్రీ వరాహ లక్ష్మి నసింహ స్వామివారిని పాండిచ్చేరి ఆరోగ్యశాఖ మంత్రి మల్లాది కష్ణ దంపతులు దర్శించుకున్నారు. ముందుగా ఆలయ అధికారులు సాదర స్వాగతం పలికి అంతరాలయంలో ప్రత్యేకపూజలు నిర్వహించారు. అనంతరం కప్పస్థంభాన్ని ఆలింగనం చేసుకున్నారు. బేడా మండపంలో వేదపండితుల ఆశీర్వచనంతో ఆలయ అధికారులు సాంప్రదాయ ప్రకారం స్వామివారి ప్రసాదాన్ని అందజేశారు.




కొత్తపల్లి జలపాతాలులో సీసీ కెమెరాలు



జి.మాడుగుల, మనం న్యూస్ : మండలంలోని కొత్తపల్లి జలపాతాలులో పర్యాటకలు తాకిడి తో పాటు పలు ఇబ్బందులు ద ష్టిలో ఉంచుకుని ఐటీడీఏ ఆధ్వర్యంలో ఆదివారం నాడు 6 సీసీ కెమెరాలు అమర్చారు.దీంతో ఇక్కడికి వచ్చే పర్యాటకలు ఎటువంటి అషాంగిక కార్యకలాపాలు ఇకమీదట కట్టడి చేయడం తో పాటు పర్యాటకలు కి వీటి వలన ఎంతో ఉపయోగపడుతుందని నిపుణులు అంటున్నారు. అలాగే ఈ కెమెరాలుని మొదటి పార్కింగ్ దగ్గర ఒకటి,టిక్కెట్ కౌంటర్ దగ్గర రెండు.ఫలహారశాల దగ్గర ఒకటి.ఐరన్ బ్రిడ్జ్ దగ్గర చెట్టుకి ఒకటి వాటర్ ఫాల్ క్రింద ఒకటి బిగించారు. దేనియొక్క మోనిటర్ ని ఫలహార శాల పక్క గదిలో అమర్చారు.





రాష్ట్రంలో ప్రజాస్వామ్యం అపహాస్యం పాలైంది

మొదటి పేజీ తరువాయి : ఒక ఔన్నత్యం ఉందని, అలాంటి పార్టీ ఫిరాయింపుదారులకు మంత్రి పదవులు ఇవ్వడం కంటే దారుణం మరొకటి లేదని అన్నారు. రాష్ట్రంలో ఏ వర్గానికి విడిచిపెట్టకుండా దోచుకుతింటున్నారని ఆరోపించారు. కేంద్ర భూసేకరణ చట్టానికి తూట్లు పొడుస్తూ రాష్ట్ర చట్టం చేసి ఉసురుకు తీసిందన్నారు. రాష్ట్రానికి జీవనాధారం లాంటి పోలవరాన్ని తుంగలోకి తొక్కేశారన్నారు. పోలవరం నిర్మాణం నా జీవితాశయం అని చెబుతున్న చంద్రబాబు కేవలం కాంట్రాక్టర్లకు లబ్ది చేకూర్చేందుకు మాత్రమేనని అన్నారు. నిర్దిష్ట నిర్మాణాత్మక అభివృద్ధి ప్రణాళికలు రూపొందించడంలో చంద్రబాబు సర్కారు విఫలమైందని ఆరోపించారు. మద్యం షాపులకు అనుమతులు పెంచి ఆలయాలకు వెళ్లడంపైన ఆంక్షలు విధించారన్నారు. ప్రజలకు మేలు చేసే ఒక్క పనిని చేపట్టలేదన్నారు. ప్రజలకు వ్యవస్థ మీద గౌరవం పోయిందన్నారు. చంద్రబాబు అధికారంలోకి వచ్చాక విశాఖలో ఒక పరిశ్రమ కూడా ఏర్పాటు చేయలేదన్నారు. భూ కుంభకోణాల్లో ప్రజలంతా ఉలిక్కిపడ్డారని గుర్తు చేశారు. రాబోయే నూతన సంవత్సరంనైనా ప్రజాస్వామ్యబద్ధంగా చంద్రబాబు పరిపాలన కొనసాగించాలని అన్నారు. ఈ సమావేశంలో వైసీపీ నాయకులు తైనాల విజయ్‌కుమార్, కరణం ధర్మశ్రీ, వి. కళ్యాణి, తిప్పల నాగిరెడ్డి, కోలా గురువులు, గరికిన గౌరి, కె. చంద్రమౌళి, రవిరెడ్డి, పట్టి దివాకర్, పి. ఉషాకిరణ్ తదితరులు పాల్గొన్నారు.

జన్మభూమి మా ఊరుకు సర్వం సిద్ధం చేసిన అధికారులు

గాజువాకః మనం న్యూస్: నియోజక వర్గం పరిధిలో జనవరి 2వ తేదీ నుండి జరగనున్న జన్మభూమి మాఊరు కార్యక్రమానికి అదికారులు సర్వం సిద్దం చేసారు. జనవరి రెండవ తేదీన ఉదయం 9 గంటలకు 59వ వార్డు తుంగళంలో గల తారక రామా కళ్యాణమండపంలో కార్యక్రమం ప్రారంభం కానుంది. 3వ తేదీన ఉదయం 9 గంటలకు 63,64 వార్డులకు గాజువాక జిల్లా పరిషత్ హైస్కూల్‌ల్లో కార్యక్రమం జరగనుంది. 4వ తేదీన 60,61 వార్డు జివియంసి జోన్5 కార్యాలయంలో, 5వ తేదీన 51,52 వార్డులకు నెల్లి ముక్కు రామాలయం వద్ద, 6న 56,57 వార్డులకు పెదమడక శివాలయం రోడ్డు కళ్యాణమండపంలో,7న 65 వర్డుకు అక్కిరెడ్డిపాలెం జిల్లా పరిషత్ పాఠశాల నందు, 8న 62,50 వార్డులకు బిసి రోడ్డు మదర్షా నందు, 9న 54,58,53 వార్డులకు రాజీవ్‌నగర్, వడ్లపూడి కళ్యాణ మండపం నందు, 11 న55 వార్డుకు పెందుర్తిలోగల నమ్మిదొడ్డి కూడలి వద్ద జన్మభూమి మాఊరు కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమాలకు స్దానిక శాసన సభ్యులు పల్లా శ్రీనివాసరావుతో పాటుగా వివిధ విభాగాల అదికారులు పాల్గోంటారని తెలిపారు.

12వ రోజు హెల్త్ అసిస్టెంట్ల దీక్షలు

పాడేరు, మనం ప్రతినిధి: విశాఖ మన్యంలో ఇటీవల తొలగించిన హెల్త్ అసిస్టెంట్లను తిరిగి విధుల్లోనికి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ పాడేరు సమగ్ర గిరిజనాభివృద్ది సంస్థ కార్యాలయం ఎదుట చేపట్టిన రిలే నిరాహార దీక్షలు ఆదివారం కూడా కొనసాగాయి. తమ నిరాహార దీక్షలు 12వ రోజులుగా చేస్తున్నప్పటికీ సంబందిత అధికారుల నుండి కనీస స్పంధన లేకపోవడంతో జనవరి 2వ తేదీ నుండి నిరవదిక నిరాహార దీక్షలు చేయడానికి సన్నదం అయ్యారు. అదే సందర్భంలో దీక్షలు చేస్తున్న వారికి ఎటువంటి ఇబ్బందులు తలెత్తినా ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి, జిల్లా అధనపు వైద్య ఆరోగ్య శాఖాధికారి బాద్యతవహించాల్సి ఉంటుందని ఆయన హెచ్చరించారు.

బాధిత కుంటుంలను ఆదుకుంటాం

(మనం న్యూస్, పొందూరు): అగ్నిబాదిత కుంటుబలను ప్రభుత్వ ఆదరించి గృహ నిర్మాణాలు చేపట్టే బాధ్యత తమ సర్కారు ద్యేయమని ఆమదాలవలస ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కూన రవికుమార్ సతీమణి స్థానిక మాజీ ఎంపిపి కూన ప్రమీళ అన్నారు.మండలం బురిడి కంచరాం గ్రామంలో ఇటివల జరిగిన అగ్ని ప్రమాదం బాధిత కుంటుంబాలకు ఆమె పరామర్శించారు. ప్రమీళానే చూసి బాధితెలు గోల్లుమంటూ కంటతడిపేట్టారు. అగ్నిబాధితులదరికి అండగా ఉంటానని హామినిచ్చారు. నీర్భాగ్యులందరూ పోట్టకూటి కోసం బ్రతికే పేదలు కావడాం దురదృష్టంగా బావించారు.తనదైన శైలీతో బాధితులను ఓదార్చారు. ప్రభుత్వం నుండి అందించే సహకారం అందిందా లేదా అన్ని తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వండాన సత్యం, మురళి, ఇప్పిలి సూరయ్య వండాన అప్పలనాయుడు, వండాన బాబురావు వాళ్లసన్యాశినాయుడు తదితరలు పాల్గోన్నారు.

ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి డిఇఓ హామీ

యూటీఎఫ్ డైరీ , ఎస్ఎస్‌సి టెస్ట్ పేపర్లు ఆవిష్కరణ





(మనం ప్రతినిధి, శ్రీకాకుళం) ఉపాధ్యాయ సమస్యలు పరిష్కారానికి తనవంతు బాధ్యతగా కృషిచేస్తానని డిఇఓ సాయిరాం హామీ ఇచ్చారు. ఆదివారం యుటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి గొంటి గిరిధర్ ఆధ్వర్యంలో జిల్లా ప్రధాన కార్యదర్శి చౌదరి రవీంధ్రలతోపాటు యూటీఎఫ్ ఉపాధ్యాయ ప్రతినిధులు జిల్లా నూతన డిఇఓగా బాధ్యతలు చేపట్టిన సాయిరాంను కలిసి ఉపాధ్యాయ సమస్యల పరిష్కారంపై చర్చించారు. ఈ సందర్భంగా యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి గొంటి గిరిధర్ జిల్లాలో డీఎస్సీ 2002 హిందీ పండిట్ల జీతాలు చెల్లింపు సమస్య అదే విధంగా వంశదార ప్రాజెక్టు నిర్మాణం ఫలితంగా నిర్వాశితులైన పాఠశాలల నిర్వాశిత ఉపాధ్యాయులను సమీప పాఠశాలలో సర్దుబాటు అంశాన్ని ఉపాధ్యాయులు యాంటిసిడెంట్ వెర్ఫికేషన్ సమస్యలపై వివరించారు. వీటి పరిష్కారానికి త్వరలోనే చర్యలు చేపడతానని డిఇఓ సాయిరాం సానుకూలంగా స్పందించారని యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి చౌదరి రవీంధ్ర తెలిపారు. యూటీఎఫ్ క్యాలెండర్, ఎస్ఎస్‌సీ మోడల్ టెస్ట్ పేపర్లు ఆవిష్కరణ డిఇఓ సాయిరాం ఆదివారం యూటీఎఫ్ ఆధ్వర్యంలో రూపొందించిన క్యాలెండర్, పదవతరగతి విద్యార్ధులకు ఉపయోగపడే మోడల్ టెస్ట్ పేపర్లను యూటీఎఫ్ ప్రతినిధుల సమక్షంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డిఇఓ మాట్లాడుతూ పదవ తరగతి విద్యా ర్ధులకు అవసరమైన మోడల్ టెస్ట్ పేపర్లను తనవం తు బాధ్యతగా యూటీఎఫ్ రూపొందించడాన్ని అభినందించారు. యూటీ ఎఫ్ రాష్ట్ర ప్రతినిధిలు ఎస్. కిషోర్‌కుమా ర్‌తో పాటు, ప్రభుత్వ ఉపాధ్యాయుల అసోసియేషన్ రాష్ట్ర నాయకులు రాజేంద్ర ప్రసాద్‌యూటీఎఫ్ జిల్లా కార్య దర్శి హెచ్. అన్నాజీరావు, ఎస్. మహేష్, పాల్గొన్నారు.

కంట్రీబ్యూటరీ పెన్షన్ విధానం రద్దుచేయాలి

పెన్షన్ సాధన సమితి ఆధ్వర్యంలో దశలవారీ ఉద్యమం

9 న ధర్నా .. ఫిబ్రవరి 10 న జిల్లా స్థాయి ఆందోళన

ఏపీఎన్జీఓ రాష్ట్ర సహాధ్యక్షులు చౌదరి పురుషోత్తంనాయుడు



(మనం ప్రతినిధి శ్రీకాకుళం) సుదీర్గ 30 సంవత్సరాలకు పైగా ప్రభుత్వ ఉద్యోగిగా సేవలందించి గౌరవ ప్రధమైన జీవనం గడపాల్సిన సమయంలో ప్రభుత్వం నిరంకుశంగా తీసుకువచ్చిన కంట్రీబ్యూటరీ పెన్షన్ విధానాన్ని ఉద్యోగుల ప్రయోజనం కోసం తక్షణం రద్దుచేయాలని ఏపీఎన్జీఓ రాష్ట్ర సహాధ్యక్షులు చౌదరి పురుషోత్తంనాయుడు డిమాండ్‌చేసారు.కంట్రీబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దుచేయాలని పాతపెన్షన్ విధానాన్ని పున:రుద్దరించాలనే డిమాండ్‌తో స్థానిక ఎన్జీఓ రెలో ఆదివారం సాయంత్రం శ్రీకాకుళం జిల్లా పెన్షన్ సాధన సమితి ఆధ్వర్యంలో ఏపీఎన్జీఓ జిల్లా అధ్యక్షులు హనుమంతు సాయిరాం అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్య అతిధిగా చౌదరి పురుషోత్తంనాయుడు హాజరై మాట్లాడారు. ఉద్యోగుల హక్కులు కాలరాయడం విచారకరమని పాలకులు కార్పొరేట్ శక్తుల కనుసన్ననలో 2004 జనవరి 1 నుంచి సీపీఎస్ పెన్షన్ విధానాన్ని కేంద్ర ఉద్యోగులకు 2004 సెప్టెంబర్ 1 నుంచి రాష్ట్ర ఉద్యోగులకు అమలులోకి తెచ్చిందని ఇప్పటికైనా ప్రభుత్వం ఉద్యోగుల ప్రయోజనాలు దృష్టిలో ఉంచుకొని కంట్రీబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దుచేయాలని లేదంటే పెన్షన్ సాధన సమితి ఆధ్వర్యంలో దశలవారీ ఆందోళన నిర్వహిస్తామన్నారు. ఈ క్రమంలోనే ఈనెల 9వతేదీన తాలుకాకేంద్రాల్లో నిర్వహించి ధర్నాలు, ఫిబ్రవరి 10న జిల్లా స్థాయిలో చేపట్టే ఆందోళన, ర్యాలీని జయవంతంచేయాలని దశలవారీ ఉద్యమంలో భాగంగా మార్చిలో జరిగే ఛలో అసెంబ్లీ కి ఉద్యోగులంతా సన్నద్ధంకావాలని పిలుపునిచ్చారు. ఏపీ ఎన్జీఓ జిల్లా అధ్యక్షులు హనుమంతు సాయిరాం మాట్లాడుతూ ఐక్య ఉద్యమాలు ద్వారానే సమస్యలు పరిష్కారమవుతాయని సీపీఎస్ అంతం కోసం పెన్షన్ సాధన సమితి తుదికంటు పోరాటం సాగిస్తుందన్నారు. ఈ సమావేశంలో ఉపాధ్యాయ సంఘాల పెప్టో జిల్లా ఛైర్మన్ సన్నశెట్టి రాజశేఖర్, జాక్టో ఛైర్మన్ పప్పల రాజశేఖర్, యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి గొంటి గిరిధర్, పీఆర్టీయూ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు బైరి అప్పారావు, ఎన్జీఓ జిల్లా ప్రధాన కార్యదర్శి చల్లా శ్రీనివాస్ ఏపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొప్పల భానుమూర్తి, ఎస్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి పేడాడ ప్రభాకర్,, యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి చౌదరి రవీంధ్ర, తదితరులు పాల్గొన్నారు.

జిల్లా వాసులకు మంత్రులు, ప్రభుత్వవిప్, ప్రజాప్రతినిధులు శుభాకాంక్షలు

(మనం ప్రతినిధి శ్రీకాకుళం) నూతన సంవత్సరం మరిన్ని శుభాలు తేవాలని ప్రజల సహకారంతో జిల్లాను అభివృద్ధి పదంలో నడిపించేందుకు సహకరించాలని రాష్ట్ర రవాణామరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అకాంక్షించారు. జిల్లా వాసులకు నూతన సంవత్సరం , సంక్రాంతి శుభాకాంక్షలను అందజేసారు. ప్రతి ఇంటా సుఖ సంతోషాలు వెల్లివిరియాలని, 2018 సంవత్సరం శ్రీకాకుళం జిల్లా రూపురేఖలు మార్చేలా జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిస్తామని స్పష్టంచేసారు.

సంతోషం వెల్లివిరియాలి ప్రభుత్వ విప్ కూన రవికుమార్

జిల్లా వాసులకు నూతన సంవత్సరంలో మరింత మంచి జరగాలని అన్ని రంగాల్లో ప్రగతి సాధిస్తూ ప్రతి ఇంటా సుఖసంతోషాలు వెల్లివిరియాలని ప్రభుత్వ విప్ కూన రవికుమార్ జిల్లా వాసులకు నూతన సంవత్సర , సంక్రాంతి శుభాకాంక్షలను అందజేసారు.

ప్రతి ఒక్కరూ ఆనందంగా ఉండాలి మంత్రి కిమిడి కళావెంకటరావు

నూతన సంవత్సరంలో ప్రతి ఒక్కరూ ఆనందంగా ఉండాలని రాష్ట్ర ఇంధన శాఖ మంత్రి కిమిడి కళావెంకటరావు అకాంక్షించారు. జిల్లా వాసులకు నూతన సంవత్సర, సంక్రాంతి శుభాకాంక్షలను అందజేసారు.

ప్రగతి పదంలో జిల్లా నిలవాలి ఎంపీ కింజరాపు రామ్మోహన్నాయుడు

అన్ని రంగాల్లో అభివృద్ధి చెంది జిల్లా ప్రగతి పదంలో నిలవాలని పార్లమెంట్ షభ్యులు కింజరాపు రామ్మోహన్నాయుడు అకాంక్షించారు. ప్రజాప్రతినిధుల సహకారంతో జిల్లాను మరింత అభివృద్ధి పదంలో నడిపంచామని అదే స్పూర్తితో నూతన సంవత్సరం మరిన్ని మంచి కార్యక్రమాలు జరగి జిల్లా వాసుల అకాంక్షలు ఫలించాలని కోరారు . జిల్లా వాసులకు నూతన సంవత్సర, సంక్రాంతి శుభాకాంక్షలు అందజేసారు.

అభివృద్ధి పరుగులు జిల్లా కలెక్టర్

ప్రజాప్రతినిధులు, మంత్రులు, అధికారులు సహకారంతో నూతన సంవత్సరం 2018లో జిలాల్లను అభివృద్ధి పరుగులు పెట్టిస్తామని గత సంవత్సర స్పూర్తితో జిల్లా సర్వతోము ఖాభివృద్ధికి చర్యలు చేపడతామని జిల్లా కలెక్టర్ కె. ధనంజయరెడ్డి అకాంక్షించారు. జిల్లా వాసులకు , అధికారులకు, రెవెన్యూ ఉద్యోగులకు నూతన సంవత్సర, సంక్రాంతి శుభాకాంక్షలను అందజేసారు.

శివశక్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ

మనంన్యూస్,ఎల్ఎన్‌పేట : లక్ష్మీనర్సుపేట, ఇందిరానగర్ కాలనీలో నూతన సంవత్సరం సందర్భంగా నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ,విద్యార్థినులకు ముగ్గుల పోటీలను శివశక్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం పంపిణీ కార్యక్రమము చేపట్టారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ అధ్యక్షులు శివాజీ పాణిగ్రాహి మాట్లాడుతూ ప్రతీ ఏడాది నూతన సంవత్స వేడుకలు సందర్భంగా నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ చేయడం, విద్యార్థినులకు ముగ్గుల పోటీలను నిర్వహించి బహుమతులు అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమములో సర్పంచ్ ముగడ వెంకటరమణమ్మ, ముగడ సూర్యనారాయణ, జనార్ధనరావు, రాష్ట్ర దివ్యాంగుల సంఘ సభ్యులు ఎం.కె మిశ్రో తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగ సంఘాల ఆధ్వర్యంలో నిర్వాసితులకు దుప్పట్లు పంపిణీ

మనంన్యూస్,ఎల్ఎన్‌పేట : వంశధార నిర్వాసితులైన తులగాం,పాడలి,దుగ్గుపురం తదితర గ్రామాల నిర్వాసితులకు జిల్లా ఉద్యోగ సంఘాలు అండగా నిలిచి తమ వంతుగా 12లక్షల రూ॥ల తో దుప్పట్లు,ఇతర వస్త్రాలను కొనుగోలు చేసి నిర్వాసితులకు అందజేస్తున్నారు. ఆదివారం శ్యామలాపురం వద్ద ఉన్న పాడలి,తులగాం తదితర నిర్వాసితులకు ప్రత్యేకాధికారి రాజారావు,తహశీల్దార్ వెంకటరావు చేతుల మీదుగా దుప్పట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో డిటి నారాయణమూర్తి,ఆర్ఐ గోవిందరావు,సర్వేయర్ గవరయ్య తధిరులు ఉన్నారు.

ఉపాధ్యాయులు అంకిత భావంతో పనిచేయాలి

నెల్లిమర్ల, మనం న్యూస్: ఉపాధ్యాయులు అంకిత భావంతో పనిచేసి మంచి ఉత్తీర్ణతా ఫలితాలు తీసుకురావాలని జెడ్‌పీటీసీ గదల సన్యాసినాయుడు అన్నారు. ఆదివారం కొండవెలగాడ మండల పరిషత్ పాఠశాల ఉపాధ్యాయురాలు రోజారమణి బదిలీపై వెళ్తున్న సందర్భంగా గ్రామస్థులు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అతడు ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రోజారమణిని జెడ్‌పీటీసీతో పాటు గ్రామస్థులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు మంచి పద్ధతిలో భోధన చేయడం ద్వారా విద్యార్థులు ఉన్నత స్థానాలకు చేరడానికి అవకాశం ఉంటుందన్నారు. ముఖ్యంగా బడిబయట పిల్లలను బడిలో చేర్పించడం ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచి ప్రభుత్వ విద్య కొనసాగింపునకు అంతా కృషి చేయాలన్నారు. ఉపాధ్యాయురాలు రోజారమణి అందించిన సేవలు మరువరానివని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ బట్టు పైడమ్మ, హెచ్ఎం ఆనందమూర్తి, ఉన్నత పాఠశాల హెచ్ఎం విక్టోరియా రాణి, ఉపాధ్యాయులు కమలాదేవి, శ్రీదేవి, శివ ప్రసాద్, తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

జన్మభూమిని విజయవంతం చేయాలి

నెల్లిమర్ల, మనం న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న ఐదో విడత జన్మభూమి-మా ఊరు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నగర పంచాయితీ కమీషనర్ టి జయరాం పిలుపునిచ్చారు. ఆదివారం నగర పంచాయితీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల రెండు నుంచి పదకొండు వరకు పది రోజుల పాటు అన్ని వార్డుల్లోనూ జన్మభూమి కార్యక్రమం జరుగుతుందన్నారు. ఈ జన్మభూమిలో రేషన్ కార్డులు, ఫింఛన్లు పంపిణీతో పాటు ఆస్తులు పంపిణీ కూడా ఉంటుందన్నారు. అదేవిధంగా క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ఈ సమావేశంలో జన్మభూమి కమిటీ సభ్యులు చిక్కాల సాంబ, లెంక అప్పలనాయుడు, బయిరెడ్డి నాగేశ్వరరావు, కింతాడ కళావతి, నల్లి శేఖర్, అవనాపు సత్యన్నారాయణ, జి రాము తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రా-ఒడిస్సా వివాదాస్పదం

కొఠియా గ్రామాల్లో రెవిన్యూ సర్వే

సాలూరు రూరల్, మనం న్యూస్: ఆంధ్రా-ఒడిస్సా సరిహద్దు వివాదం గల 14 వివాదాస్పద కొఠియా గ్రామాల్లో రాష్ట్రానికి చెందిన సాలూరు రెవిన్యూ బృంధాలు సర్వే చేపట్టాయి. కొఠియా పరిధిలో 14 గ్రామాల స్థానికత పై ఒడిస్సా, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల మధ్య సుధీర్ఘ కాలంగా వివాదం నడుస్తోంది. ఈ క్రమంలో అక్కడి నివసించే ప్రజలు అటు ఒడిస్సా, ఇటు ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వాల ఆదరణకు నోచుకోకుండా దుర్భర స్థితిలో జీవనం సాగిస్తున్నారు. అంతరాష్ట్ర విభజన నాటి నుంచి అక్కడి ప్రజలు దయనీయమైన స్థితిలో మగ్గిపోతున్నారు. ఇటీవల వీరి జీవనాన్ని మీడియా బాహ్య ప్రపంచానికి చూపించడంతో రాష్ట్ర ప్రభుత్వంలో కదలిక వచ్చింది. దీంతో సాలూరు మండల తహసీల్దార్ పేడాడ జనార్ధన్‌రావు నేతృత్వంలో రెవిన్యూ బృంధం శనివారం కాలినడకన పదుల కిలోమీటర్లు దూరం ప్రయాణించి కొఠియా గ్రామాల్లో పర్యటించింది. ఈ సందర్భంగా అక్కడి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించారు. ముఖ్యంగా రేషన్ కార్డు, ఓటర్ గుర్తింపు కార్డు, ఆధార్ కార్డు లేకపోవడంతో సుధీర్ఘ కాలంగా ఇక్కడి ప్రజలు ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ఇస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు దూరంగా ఉన్నారని అధికార బృంధం గుర్తించింది. దీంతో ప్రత్యేక సర్వే బృంధాలను నియమించిన తహసీల్దార్ జనార్ధన్‌రావు ఆదివారం నుంచి కొఠియా సరిహద్దు గ్రామాల్లో సర్వేకు ఆదేశించారు. అయితే అప్పట్లో కుదిరిన జెంటిల్ మెన్ ఒప్పందంలో భాగంగా ఏ రాష్ట్రం ప్రభుత్వమైతే వివాదస్పద కొఠియా గ్రామాల ప్రజల సంక్షేమ, అభివృద్ధికి కృషి చేస్తుందో ఆ రాష్ట్రానికి చెందిన స్థానికత ఈ 14 వివాదాస్పద గ్రామాల ప్రజలకు లభిస్తుంది. అయితే ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ యంత్రాంగం ఈ విషయంలో కాస్తాంత నిర్లక్ష్యంగా వ్యవహరించిందనే చెప్పాలి. దీనిని అవకాశంగా తీసుకున్న ఒడిస్సా ప్రభుత్వం ఈ ప్రాంత ప్రజలకు తమ రాష్ట్రం తరుపున రేషన్, ఓటర్, ఆధార్ కార్డులను మంజూరు చేసింది. దీంతో ఇక్కడి ప్రజలు వాస్తవానికి ఆంధ్ర ప్రాంత స్థానికతకు చెందిన వారైనప్పటికీ ఒడిస్సా ప్రభుత్వం వారిని తమ స్థానికులుగా చెప్పుకుంటోంది. మరోవైపు ఆశించిన స్థాయిలో కనీస మౌళిక వసతులు, రహదారి సధుపాయలు, విద్య, వైద్యం, ఉపాధి, సంక్షేమ, అభివృద్ధి పధకాలు ఏవీ ఇక్కడి ప్రజలు నోచుకోలేదు. రెండు రాష్ట్రాల వివాదంతో ఈ ప్రాంతాలు సాలూరు రెవిన్యూ పరిధిలోకి వచ్చినప్పటికీ స్థానిక యంత్రాంగం కూడా ఇప్పటి వరకు అటు వైపు కన్నెత్తి చూసిన దాఖలాలు లేవని శనివారం రెవిన్యూ బృంధం పర్యటనతో



తేటతెల్లమైంది. దీంతో ఆదివారం నుంచి ప్రత్యేక సర్వే బృంధాలు ఈ వివాద స్పద 14 కొఠియా గ్రామాల్లో సరిహద్దు సర్వేతో పాటు అక్కడి ప్రజలకు రేషన్ కార్డులు, ఓటర్, ఆధార్ కార్డులు అందించేందుకు సర్వే చేపట్టింది. కుటుంబాల సర్వే ద్వారా ఇక్కడి ప్రజలకు వీటిని మంజూరు చేయాలని ఆలోచన చేస్తున్నట్టు రెవిన్యూ బృంధం తెలిపింది. ఈ సర్వే బృంధంలో గంజాయిభద్ర వీఆర్వో కృష్ణమూర్తి, పట్టు చెన్నూరు వీఆర్వో తిరుపతిరావు, సారిక వీఆర్వో శ్రీనివాస్‌రావు, గంజాయి భద్ర పంచాయితీ కార్యదర్శి పి జగన్నాధం, వీఆర్వో జగన్నాధం, మల్లేశ్వరరావులతో కూడిన ప్రత్యేక బృంధం ఆదివారం నుంచి మూడు రోజుల పాటు ఆయా గ్రామాల్లో సర్వే చేపట్టి నివేదికలు అందించాల్సి ఉంటుంది. అనంతరం తహసీల్దార్ ఆ నివేదికలను జిల్లా కలెక్టర్ ద్వారా ప్రభుత్వానికి నివేదిస్తారు.

జిల్లాపరిషత్ వార్షిక బడ్జెట్ ఆమోదం


రూ.375.47కోట్లు అంచనాతో 2018-19 బడ్జెట్

విజయనగరం ప్రతినిధి, మనం న్యూస్: జిల్లా పరిషత్ 2018-19 సంవత్సరానికి గాను రూపొం దించిన వార్షిక అంచనా బడ్జెట్‌ను ప్రజాప్ర తినిధులంతా ఏకగ్రీవంగా ఆమోదించారు. ఆదివా రం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో సర్వసభ్య సమావేశం, బడ్జెట్ సమావేశంలో జెడ్‌పీ ఛైర్‌పర్సన్ డాక్టర్ శోభా స్వాతీరాణి ప్రవేశ పెట్టిన 2017-18 సవరించిన బడ్జెట్ అంచనాలను, 2018-19 అంచనా బడ్జెట్‌లను జిల్లా పరిషత్ పరిపాలనాధికారి సభ్యులకు వివరించారు. ఈ సందర్భంగా ఛైర్ పర్సన్ మాట్లాడుతూ ఇది గత ఏడాది సవరించిన బడ్జెట్ కన్నా 11 శాతం అధికమన్నారు. 2106-17 వాస్తవ లెక్కలను పరిగణలోకి తీసుకొని 2017-18 సవరించిన బడ్జెట్‌లో 2017 ఏప్రిల్ ఒకటి నాటికి ప్రారంభ నిల్వ రూ. 26.80 కోట్లు కాగా అంచనా రాబడి రూ. 271.37 కోట్లు కలిపి రూ. 298.19 కోట్లు మొత్తాన్ని అంచనా వేసి ఖర్చులను రూ. 275.34 కోట్లుగా సవరించడం జరిగిందని వివరించారు. అదేవిధంగా 2018-19 బడ్జెట్ అంచనాలో 2018 ఏప్రిల్ ఒకటి నాటికి ప్రారంభ నిల్వ రూ. 22.83 కోట్లు అంచనా వేయడం జరిగిందని, రాబడులను రూ. 352.64 కోట్లుతో కలిసి రూ. 375.47 కోట్లు మొత్తంతో అంచనా బడ్జెట్‌ను రూపొందించామన్నారు. కాగా రూ. 355.46 కోట్లు ఖర్చులను అంచనా వేయడం ద్వారా రూ. 22 కోట్లు మిగులు బడ్జెట్‌ను చూపించారు. 2018-19 బడ్జెట్ రూపకల్పనలో ఇతర పద్దుల ద్వారా లభించే ఆధాయాన్ని, వ్యయా న్ని వివరిస్తూ ఖజానా ద్వారా జెడ్‌పీ అధికారులు, సిబ్బంది జీత భత్యములకు రూ. 3.27 కోట్లు ఆధాయం, జెడ్‌పీ సభ్యుల గౌరవ వేతనం, ప్రయా ణ భత్యాలకు రూ. 30 లక్షలు అంచనా ఆధాయం, ఫించను వివరాలు రూ. 22 లక్షలతో కలిపి సాధారణ నిధుల నుంచి రూ. 50.60 లక్షలు కలిపి రూ. 72.60 లక్షల ఆధాయం, గృహ నిర్మాణ బయానా కింద రుణ వసూళ్లను రూ. 7.69లక్షల ఆధాయం. బీసీ సంక్షేమ శాఖ నివేదిక ప్రకారం అంచనా బడ్జెట్ రూ 132.75 కోట్లు గాను, పీఆర్ ప్రాజెక్టు విభాగం, పార్వతీపురం, విజయనగరం డివిజన్ల నివేదికల ప్రకారం రూ. 137.59 కోట్లు అంచనా ఆధాయంగా పరిగణించి అదే మొత్తాలను అంచనా వ్యయాలుగా ప్రతిపాదించడం జరిగింది. జెడ్‌పీ సాధారణ నిధులకు సంబంధించి 2017-18 సవరణ బడ్జెట్‌ను రూ. 4.18 కోట్లుగాను 2018-19 అంచనా బడ్జెట్‌ను రూ. 4.49 కోట్లుతో ప్రవేశ పెట్టడం జరిగింది. సాధారణ నిధులలో జెడ్‌పీ ద్వా రా పూర్తి చేసిన పనుల నిర్వహణకు 23 శాతం, గ్రామీణ నీటి సరఫరా పనులకు 12 శాతం, కార్యా లయ నిర్వా హణకు 15 శాతం, అంగతక ఖర్చులకు 4 శాతం, ఎస్సీల సంక్షేమానికి 15 శాతం, ఎస్టీల సంక్షేమానికి 6 శాతం, స్త్రీ, శిశు సంక్షేమానికి 15 శాతం, జెడ్‌పీ పరిధిలో గల ఇతర శాఖల కార్యక లాపాల నిర్వహణకు 10 శాతం కేటాయిం చడం జరిగిందని వివరించారు. ఈ సమావేశంలో రాష్ట్ర భూగర్భ గనుల శాఖ మంత్రి ఆర్‌వీఎస్‌కె రంగారా వు, కలెక్టర్ వివేక్ యాదవ్, ఎంఎల్‌సీలు ద్వారపురె డ్డి జగదీ శ్, కోలగట్ల వీరభద్రస్వామి, ఎంఎల్‌ఎలు పతివాడ నారాయణ స్వామి నాయుడు, కెఎ నాయుడు, మీసాల గీత, బొబ్బిలి చిరంజీవులు, పి రాజన్నదొ ర, జిల్లా అధికారులు, జెడ్‌పీటీసీలు పాల్గొన్నారు.

హామీలు గాలికి ప్రజా సమస్యలు నేలకి

విజయనగరం టౌన్, మనం న్యూస్: గడిచిన ఏడాదిలో అధికార తెలుగు దేశం పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలు గాలికి, ప్రజా సమస్యలను నేలకి విడిచిపెట్టేసి జిల్లా ప్రజానీకానికి తీరని అన్యాయం చేసిందని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు ఎద్దేవా చేశారు. జిల్లాకు చెందిన కేంద్ర, రాష్ట్ర మంత్రులు అశోక్ గజపతిరాజు, సుజయ్ కృష్ణ రంగారావులు జిల్లాకు చేసిన మేలేమీ లేదని విమర్శించారు. ఆదివారం వైసీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో వైసీపీ నేతలు మజ్జి శ్రీనివాస్‌రావు, బెల్లాన చంద్రశేఖర్, శత్రుచర్ల పరీక్షిత్ రాజు మాట్లాడారు. చంద్రబాబు నాయుడు నాలుగేళ్ల కిందట ఇచ్చిన ఎన్నికల హామీలు ఏ ఒక్కటీ అమలు చేయలేదన్నారు. అన్ని వర్గాల ప్రజలను మోసం చేశారని ఆరోపించారు. ప్రభుత్వ వైద్య కళాశాల జిల్లాకు రాకుండా అశోక్ గజపతి అడ్డుకుంటే, గిరిజన యూనివర్సిటీ, రైల్వే జోన్, ప్రత్యేక హోదాలు ప్రజలకు చేదు జ్ఞాపకాలను మిగిల్చారని విమర్శించారు. పదేళ్ల టీడీపీయేతర ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధి తప్పితే టీడీపీ పాలనలో జిల్లాలో చెప్పుకోదగ్గ అభివృద్ధి జరగలేద ని ఎద్దేవా చేశారు. విజయనగరం పట్టణానికి ఇంటింటికీ కుళాయి ఇచ్చి తాగు నీరు అందించాలని రూ.30 కోట్లతో చొల్లంగిపేట వద్ద నుంచి పైపు లైను ఏర్పాటుకు నాటి మంత్రి బొత్స సత్యన్నారాయణ ఆలోచన చేస్తే, ప్రస్తుత మంత్రులు తోటపల్లి నుంచి పట్టణానికి తాగునీరు తీసుకువస్తామని చెప్పడం హాస్యాస్పదంగా ఉందని వైసీపీ నేతలు తప్పుబట్టారు. ఈ సమావేశంలో పిళ్లా విజయ్‌కు మార్, అవనాపు విజయ్ తదితరులు పాల్గొన్నారు.

దక్షిణ భారతదేశంలో అత్యంత ఎత్తైన రాష్ట్రం ఏది?



కాంపిటీటివ్ ఎగ్జామ్స్

జాగ్రఫీ

1. కిందివాటిలో ట్రిపియన్ నైసర్గిక స్వరూపంగా దేన్ని అభివర్ణిస్తారు?
   1) దక్కన్ పీఠభూమి
   2) ఉత్తర మైదానాలు
   3) పశ్చిమ కనుమలు
   4) తూర్పు కనుమలు
2. హరిశ్చంద్ర కొండలు ఏ రాష్ట్రంలో ఉన్నాయి?
   1) మహారాష్ట్ర 2) గుజరాత్
   3) ఛత్తీస్‌గఢ్ 4) అసోం
3. కిందివాటిలో సరికాని జత ఏది?
   1) అజంతా గుహలు - మహారాష్ట్ర
   2) బాబుబుడాన్ కొండలు - అసోం
   3) పళని కొండలు - తమిళనాడు
   4) వావుల్‌మలై శిఖరం - కర్ణాటక
4. నీలగిరి కొండల్లో ఎత్తైన శిఖరం ఏది?
   1) అనైముడి 2) ఉదకమండలం
   3) దొడబెట్ట 4) కల్సూభాయ్
5. పశ్చిమ కనుమలకు సంబంధించి కిందివాటిలో సరికానిది ఏది?
   1) ఇవి ఉత్తరాన తపతి నది నుంచి దక్షిణాన కన్యాకుమారి వరకు విస్తరించి ఉన్నాయి
   2) తూర్పు కనుమలతో పోలిస్తే వీటి ఎత్తు తక్కువ
   3) ఇవి పీఠభూమి వైపు కంటే అరేబియా సముద్రం వైపు అధికంగా వాలి ఉంటాయి
   4) ఇవి సుమారు 1600 కి.మీ. పొడవు విస్తరించి ఉన్నాయి
6. జీవవైవిధ్య ప్రాంతమైన 'సైలెంట్ వ్యాలీ' ఏ రాష్ట్రంలో ఉంది?
   1) కేరళ 2) కర్ణాటక
   3) తమిళనాడు 4) పశ్చిమ బెంగాల్
7. దక్షిణ భారతదేశంలో అత్యంత ఎత్తైన రాష్ట్రం ఏది?
   1) మహారాష్ట్ర 2) తెలంగాణ
   3) గోవా 4) కర్ణాటక
8. దిల్వారా దేవాలయం ఏ పర్వతాల్లో ఉంది?
   1) వింధ్య పర్వతాలు
   2) సాత్పూర పర్వతాలు
   3) సహ్యాద్రి పర్వతాలు
   4) ఆరావళి పర్వతాలు
9. పశ్చిమ కనుమల్లో, ద్వీపకల్ప పీఠభూమిలో అతి ఎత్తైన శిఖరం ఏది?
   1) గురుశికార్ 2) అనైముడి
   3) సారమతి 4) దూప్‌గఢ్
10. అనైముడి శిఖరం ఏ రాష్ట్రంలో ఉంది?
    1) కర్ణాటక 2) కేరళ
    3) తమిళనాడు 4)మహారాష్ట్ర
11. పర్వతాలు, ఎత్తైన శిఖరాలకు సంబంధించి కిందివాటిలో సరికాని జత ఏది?
    1) ఆరావళీ పర్వతాలు - గురుశికార్
    2) అన్నామలై కొండలు - అనైముడి
    3) సాత్పూర శ్రేణులు - దూప్‌గఢ్
    4) రాజమహల్ కొండలు - సారమతి
12. సాత్పూర శ్రేణులు ఏయే నదుల మధ్య విస్తరించి ఉన్నాయి?
    1) నర్మద, సోన్ 2) నర్మద, తపతి
    3) నర్మద, చంబల్ 4) తపతి, చంబల్
13. గ్రానరీ ఆఫ్ కేరళ అని పిలిచే కనుమ ఏది?
    1) బోర్ ఘాట్ 2) థాల్ ఘాట్
    3) బాల్ ఘాట్ 4) పాల్ ఘాట్
14. కొడైకెనాల్ వేసవి విడిది కేంద్రం ఏ కొండల్లో ఉంది?
    1) పళని కొండలు
    2) నీలగిరి కొండలు
    3) అన్నామలై కొండలు
    4) ఇలైమలై కొండలు
15. వింధ్య పర్వతాలు, సాత్పూర పర్వతాల మధ్య ప్రవహించే నది ఏది?
    1) తపతి 2) నర్మద
    3) సోన్ 4) చంబల్
16. సాత్పూర, అంజతా పర్వతాల మధ్య ప్రవహించే నది ఏది?
    1) తపతి 2) నర్మద
    3) సబర్మతి 4) గోదావరి
17. మౌంట్ అబూ వేసవి విడిది కేంద్రం ఏ పర్వతాల్లో ఉంది?
    1) సాత్పూర పర్వతాలు
    2) వింధ్య పర్వతాలు
    3) సహ్యాద్రి పర్వతాలు
    4) ఆరావళి పర్వతాలు
18. రూఫ్ ఆఫ్ ది సౌత్ అని ఏ రాష్ట్రాన్ని పిలుస్తారు?
    1) తెలంగాణ 2) ఆంధ్రప్రదేశ్
    3) ఛత్తీస్‌గఢ్ 4) కర్ణాటక
19. భారతదేశాన్ని ఉత్తర, దక్షిణ భాగాలుగా విభజించే పర్వత శ్రేణులేవి?
    1) ఆరావళి పర్వతాలు
    2) పశ్చిమ కనుమలు
    3) వింధ్య, సాత్పూర పర్వతాలు
    4) సహ్యాద్రి పర్వతాలు
20. క్వీన్ ఆఫ్ హిల్‌స్టేషన్స్ అని దేన్ని పిలుస్తారు?
    1) మౌంట్ అబూ 2) ఊటీ
    3) కొడైకెనాల్ 4) పచ్‌మరి
21. పచ్‌మరి వేసవి విడిది కేంద్రం ఏ కొండల్లో ఉంది?
    1) మహాదేవ్ కొండలు
    2) కైమోర్ శ్రేణులు
    3) రాజమహల్ కొండలు
    4) పళని కొండలు
22. పశ్చిమ కనుమలు, తూర్పు కనుమలు ఎక్కడ కలుసుకుంటాయి?
    1) కార్డయమ్ 2) షవరాయ్
    3) పళని 4) నీలగిరి
23. మైకాల్ పర్వత శ్రేణి ఎక్కడ వ్యాపించి ఉంది?
    1) రాజస్థాన్ 2) తమిళనాడు
    3) హరియాణా 4) ఛత్తీస్‌గఢ్
24. భారత ద్వీపకల్పంలో సహ్యాద్రి పర్వత శ్రేణి అని పిలిచే పర్వత శ్రేణి ఏది?
    1) పశ్చిమ కనుమలు
    2) నీలగిరి పర్వతాలు
    3) తూర్పు కనుమలు
    4) సాత్పూర పర్వతాలు
25. షవరాయ్ పర్వతాలు ఏ రాష్ట్రంలో విస్తరించి ఉన్నాయి?
    1) కేరళ 2) కర్ణాటక
    3) తమిళనాడు 4) గుజరాత్
26. హిమాలయ పర్వత వ్యవస్థ ఏ యుగానికి చెందింది?
    1) పూర్వ కేంబ్రియన్
    2) పేలియోజోయిక్
    3) మీసోజోయిక్ 4) టెర్షియరీ
27. ఉత్కళ మైదానంలో ఉన్న ప్రముఖ డెల్టా ఏది?
    1) పెన్నా 2) కావేరి
    3) మహానది 4) గంగానది
28. జతపరచండి

తీరం	రాష్ట్రం
i. సర్కార్ తీరం	a. పశ్చిమ బెంగాల్
ii. వంగ తీరం	b. ఒడిశా
iii. కోరమాండల్ తీరం	c. ఆంధ్రప్రదేశ్
iv. ఉత్కళ తీరం	d. తమిళనాడు

    1) i-b, ii-c, iii-d, iv-a
    2) i-c, ii-b, iii-d, iv-a
    3) i-c, ii-a, iii-b, iv-d
    4) i-c, ii-a, iii-d, iv-b
29. దివైర్, దేసూరి, పిప్లిఘాట్ తదితర కనుమలు ఏ పర్వత శ్రేణుల్లో ఉన్నాయి?
    1) పశ్చిమ కనుమలు
    2) తూర్పు కనుమలు
    3) ఆరావళీ పర్వతాలు
    4) వింధ్య, సాత్పూర పర్వతాలు
30. థాల్ ఘాట్, బోర్ ఘాట్, పాల్ ఘాట్ తదితర కనుమలు ఏ పర్వతాల్లో ఉన్నాయి?
    1) వింధ్య పర్వతాలు
    2) సాత్పూర శ్రేణులు
    3) పశ్చిమ కనుమలు
    4) తూర్పు కనుమలు
31. కల్సూభాయ్ శిఖరం ఏ రాష్ట్రంలో ఉంది?
    1) మహారాష్ట్ర 2) కేరళ
    3) కర్ణాటక 4) తమిళనాడు
32. కేరళలో నీలగిరి కొండల తర్వాత విస్తరించి ఉన్న పశ్చిమ కనుమలను ఏమంటారు?
    1) బూబు బుడాన్ కొండలు
    2) ఇలైమలై పర్వతాలు
    3) పంచమలై కొండలు
    4) కైమూర్ పర్వత శ్రేణి
33. కిందివాటిలో అతిపురాతన ముడుత పర్వతాలేవి?
    1) హిమాలయాలు
    2) ఆరావళి పర్వతాలు
    3) పశ్చిమ కనుమలు
    4) వింధ్య పర్వతాలు
34. గౌరీశంకర్ శిఖరం ఏ పర్వతాల్లో ఉంది?
    1) హిమాలయాలు
    2) సహ్యాద్రి పర్వతాలు
    3) తూర్పు కనుమలు
    4) సాత్పూర పర్వతాలు
35. భారతదేశంలోనే ఎత్తైన జోగ్/జొరసొప్పా జలపాతం ఏ నదిపై ఉంది?
    1) కావేరి నది 2) శివ సముద్రం
    3) జోగ్ నది 4) శరావతి
36. తూర్పు కనుమలు ఏ శిలలతో ఏర్పడ్డాయి?
    1) బసాల్ట్, నీస్ 2) గ్రానైట్, బసాల్ట్
    3) ఖొండాలైట్, షిస్ట్
    4) ఖొండాలైట్, చార్నోకైట్
37. కిందివాటిలో సరికాని జత ఏది?
    1) మెరీనా బీచ్ - తమిళనాడు
    2) కోవలం బీచ్ - కేరళ
    3) మైపాడు బీచ్ - ఆంధ్రప్రదేశ్
    4) గంగాసాగర్ బీచ్ - గుజరాత్
38. కిందివాటిలో తమిళనాడుకు చెందని కొండలేవి?
    1) జువ్వాది కొండలు
    2) మైకాల్ పర్వతాలు
    3) గొండుమలై కొండలు
    4) పంచమలై కొండలు
39. కేరళలోని తీరాన్ని ఏమంటారు?
    1) కెనరా తీరం 2) కొంకణ్ తీరం
    3) మలబార్ తీరం 4) చోళ తీరం
40. అష్టముడి, వెంబనాడ్ సరస్సులు ఏ తీరంలో ఉన్నాయి?
    1) కోరమండల్ 2) కొంకణ్
    3) మలబార్ 4) వంగ
41. ఆటుపోటులకు ప్రసిద్ధి చెందిన మైదానం?
    1) ఉత్కళ మైదానం
    2) గుజరాత్ మైదానం
    3) కొంకణ్ మైదానం
    4) కేరళ మైదానం
42. మహారాష్ట్రలోని తీర మైదానాన్ని ఏమని పిలుస్తారు?
    1) మలబార్ మైదానం
    2) వంగ మైదానం
    3) కొంకణ్ మైదానం
    4) రాణ్ ఆఫ్ కచ్ మైదానం
43. లాగూన్‌లు, కాయల్స్‌కు ప్రసిద్ధి చెందిన తీరం ఏది?
    1) మలబార్ తీరం 2) ఉత్కళ తీరం
    3) కొంకణ్ తీరం 4) వంగ తీరం
44. దక్కన్ పీఠభూమికి, కొంకణ్ మైదానానికి మధ్య ఉన్న ముఖ్యమైన దారులేవి?
    1) థాల్‌ఘాట్, పాల్‌ఘాట్
    2) పాల్‌ఘాట్, పెన్‌కోట్లై ఖాళీ ప్రదేశం
    3) పాల్‌ఘాట్, బోర్‌ఘాట్
    4) బోర్‌ఘాట్, థాల్‌ఘాట్
45. మహారాష్ట్రలో అతి ఎత్తైన గిరి విహార స్థలం ఏది?
    1) పంచ్‌గని 2) మహాబలేశ్వర్
    3) మతేరాన్ 4) చికల్‌ధానా
46. మలబార్ తీరంలోని వెనుక జలాలను ఏమని పిలుస్తారు?
    1) కౌర్స్ 2) థరియన్
    3) కాయల్స్ 4) కోస్
47. కళింగ తీరమైదానం ఏ రాష్ట్రంలో విస్తరించి ఉంది?
    1) పశ్చిమ బెంగాల్ 2) ఆంధ్రప్రదేశ్
    3) ఒడిశా 4) కర్ణాటక
48. కిందివాటిలో తూర్పు కనుమలకు చెందని కొండలేవి?
    1) పంచమలై కొండలు
    2) షెవరాయ్ కొండలు
    3) పాలకొండలు 4) పళని కొండలు
49. నిమజ్జిత తీరం అని దేన్ని పిలుస్తారు?
    1) రాణ్ ఆఫ్ కచ్ తీరం
    2) కోరమండల్ తీరం
    3) మలబార్ తీరం 4) కొంకణ్ తీరం
50. బసాల్ట్ నేలలకు ప్రసిద్ధి చెందిన తీర మైదానం ఏది?
    1) కొంకణ్ మైదానం
    2) కెనరా మైదానం
    3) మలబార్ మైదానం
    4) వంగ మైదానం
51. యాలకుల కొండలు ఏ రాష్ట్రంలో విస్తరించి ఉన్నాయి?
    1) కర్ణాటక 2) గోవా
    3) కేరళ 4) మహారాష్ట్ర
52. పశ్చిమ కనుమలు.. నీలగిరి కొండలను ఏ ప్రాంతంలో కలుస్తాయి?
    1) గూడూరు 2) గుడలూరు
    3) కొడైకెనాల్ 4) కన్యాకుమారి

సమాధానాలు

1) 3; 2) 1; 3) 2; 4) 3;
5) 2; 6) 1; 7) 4; 8) 4;
9) 2; 10) 2; 11) 4; 12) 2;
13) 4; 14) 1; 15) 2; 16) 1;
17) 4; 18) 4; 19) 3; 20) 2;
21) 1; 22) 4; 23) 4; 24) 1;
25) 3; 26) 4; 27) 3; 28) 4;
29) 3; 30) 3; 31) 1; 32) 2;
33) 2; 34) 1; 35) 4; 36) 4;
37) 4; 38) 2; 39) 3; 40) 3;
41) 2; 42) 3; 43) 1; 44) 4;
45) 2; 46) 3; 47) 3; 48) 4;
49) 3; 50) 1; 51) 3; 52) 2.

ప్రవేశాలు

బిట్‌శాట్ - 2018

దేశంలోనే ప్రతిష్టాత్మక విద్యా సంస్థ.. బిట్స్ పిలానీ 2018లో వివిధ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించే బిట్‌శాట్-2018కి ప్రకటన విడుదల చేసింది.

- **కోర్సులు:** బీఈ (కంప్యూటర్ సైన్స్, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్, ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్‌స్ట్రుమెంటేషన్ ఇంజనీరింగ్, మెకానికల్ ఇంజనీరింగ్, కెమికల్ ఇంజనీరింగ్, బయోటెక్నాలజీ.
- **అర్హత:** 60 శాతం అగ్రిగేట్ మార్కులతో ఇంటర్మీడియెట్ ఎంపీసీ/10+2 ఉత్తీర్ణత. మ్యాథ్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీల్లో ప్రతి సబ్జెక్టులో 50 శాతం మార్కులు రావాలి.
- దరఖాస్తు విధానం: ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.
- దరఖాస్తు రుసుం: రూ.2750 (మహిళలకు రూ.2250)
- ఆన్‌లైన్ దరఖాస్తులకు చివరి తేదీ: మార్చి 13, 2018
- వెబ్‌సైట్: www.bitsadmission.com

ప్రపంచంలో అత్యంత ఖరీదైన నగరం ఏది?



కాంపిటీటివ్ ఎగ్జామ్స్
కరెంట్ అఫైర్స్

1. 2017 జూలై 13న చైనాకు చెందిన మానవ హక్కుల కార్యకర్త లియు జియవోబో మరణించారు. ఆయనకు నోబెల్ శాంతి బహుమతి ఏ సంవత్సరంలో లభించింది?
   1) 2008 2) 2009
   3) 2010 4) 2011
2. 2017 జూలైలో 18వ ఇంటర్నేషనల్ ఇండియన్ ఫిల్మ్ అకాడమీ (ఐఫా) అవార్డుల ఉత్సవాన్ని ఏ నగరంలో నిర్వహించారు?
   1) మాడ్రిడ్ 2) న్యూయార్క్
   3) టోరాంటో 4) దుబాయ్
3. 2017 జూలై 15న ప్రతిష్టాత్మక వింబుల్డన్ మహిళల సింగిల్స్ టెన్నిస్ టైటిల్‌ను కైవసం చేసుకున్న క్రీడాకారిణి ఎవరు?
   1) వీనస్ విలియమ్స్
   2) ఏంజెలిక్ కెర్బర్
   3) గార్బిన్ ముగురుజా
   4) కరోలిన్ వోజ్నియాకి
4. 2017 మార్చిలో 'సెంటర్స్ ఫర్ మెడికేర్ అండ్ మెడికెయిడ్ సర్వీసెస్'కు సారథిగా నియమితురాలైన భారతీయ అమెరికన్ ఎవరు?
   1) అంజలి త్రిపాఠి 2) టీనా షా
   3) ప్రమీలా జయపాల్ 4) సీమా వర్మ
5. ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవాన్ని ఏ తేదీన నిర్వహిస్తారు?
   1) మార్చి 12 2) మార్చి 15
   3) ఏప్రిల్ 12 4) ఏప్రిల్ 15
6. గొల్లపూడి శ్రీనివాస్ జాతీయ అవార్డు (2016)కు ఏ దర్శకుడిని ఎంపిక చేశారు?
   1) రామ్ మధ్వానీ 2) రామ్‌రెడ్డి
   3) హేమంత్‌రావు
   4) రాజేంద్రసింగ్ బాబు
7. 2017 మార్చిలో అమెరికాలో ప్రతిష్టాత్మక 'రీజెనెరాన్ సైన్స్ టాలెంట్ సెర్చ్' పోటీలో మొదటి స్థానంలో నిలిచిన భారతీయ అమెరికన్ టీనేజర్ ఎవరు?
   1) ఇంద్రాణి దాస్ 2) అర్జున్ రమణి
   3) అర్చనా వర్మ 4) వృందా మదన్
8. కిందివాటిలో ప్రస్తుతం ఏ దేశానికి మహిళా ప్రధానమంత్రి లేరు?
   1) నార్వే 2) బంగ్లాదేశ్
   3) యునైటెడ్ కింగ్‌డమ్
   4) నెదర్లాండ్స్
9. బ్రిటన్‌కు చెందిన 'టైమ్స్ హయ్యర్ ఎడ్యుకేషన్ (టీహెచ్ఈ)' 2017కు ప్రకటించిన ఉత్తమ యూనివర్సిటీల ర్యాంకింగ్స్‌లో 8వ ర్యాంక్ సాధించిన భారత విద్యా సంస్థ ఏది?
   1) భారతీయార్ యూనివర్సిటీ - కోయంబత్తూర్
   2) ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్, బెంగళూరు
   3) జవహర్‌లాల్ నెహ్రూ యూనివర్సిటీ, న్యూఢిల్లీ
   4) విశ్వభారతి యూనివర్సిటీ - కోల్‌కతా
10. ప్రపంచ మూత్రపిండాల దినోత్సవాన్ని (వరల్డ్ కిడ్నీ డే) ఏ రోజున నిర్వహిస్తారు?
    1) జనవరి రెండో గురువారం
    2) ఫిబ్రవరి రెండో గురువారం
    3) మార్చి రెండో గురువారం
    4) ఏప్రిల్ రెండో గురువారం
11. ఆర్‌బీఐ డిప్యూటీ గవర్నర్‌గా ఇటీవల ఎవరు నియమితులయ్యారు?
    1) సుభాష్ గార్గ్ 2) శక్తికాంత దాస్
    3) మైకేల్ పాత్రా 4) బి.పి.కనుంగో
12. భారత ప్రభుత్వం.. బ్రిటిష్ విధానానికి అనుగుణంగా ఏప్రిల్ - మార్చి ఆర్థిక సంవత్సరాన్ని ఎప్పుడు ఆమోదించింది?
    1) 1857 2) 1867
    3) 1877 4) 1887
13. కోర్టు ధిక్కార కేసులో జస్టిస్ సీఎస్ కర్ణన్‌కు సుప్రీంకోర్టు అరెస్ట్ వారెంట్ జారీ చేసింది. ఆయన ఏ హైకోర్టుకు న్యాయమూర్తిగా వ్యవహరిస్తున్నారు?
    1) ఢిల్లీ హైకోర్టు 2) కలకత్తా హైకోర్టు
    3) పాట్నా హైకోర్టు
    4) గుజరాత్ హైకోర్టు
14. ఏప్రిల్ - మార్చి ఆర్థిక సంవత్సర విధానానికి స్వస్తి పలికి, జనవరి - డిసెంబర్ ఆర్థిక సంవత్సరానికి మారాలని సూచించిన ఆర్థిక వ్యవహారాల స్థాయి సంఘానికి నేతృత్వం వహించిందెవరు?
    1) మల్లికార్జున్ ఖర్గే 2) పి.చిదంబరం
    3) సచిన్ పైలట్ 4) వీరప్ప మొయిలీ
15. న్యూయార్క్‌లో ఇటీవల నిర్వహించిన వేలంలో ప్రఖ్యాత భారతీయ చిత్రకారుడు రాజా రవివర్మ వేసిన ఏ చిత్రం రూ.11 కోట్లకు అమ్ముడుపోయింది?
    1) శకుంతల 2) అహల్య
    3) దమయంతి 4) సరస్వతి
16. మార్టిన్ లండ్‌స్టెడ్ ఏ కంపెనీకి ప్రెసిడెంట్, సీఈవోగా ఉన్నారు?
    1) ఫోర్డ్ 2) వోల్వో
    3) జనరల్ మోటార్స్ 4) టయోటా
17. ఎకనమిస్ట్ ఇంటెలిజెన్స్ యూనిట్ (ఈఐయూ) నివేదిక ప్రకారం ప్రపంచంలో నివాసయోగ్యమైన అత్యంత చౌక నగరం?
    1) ఆల్మటి, కజకిస్థాన్
    2) లాగోస్, నైజీరియా
    3) కరాచీ, పాకిస్థాన్
    4) బుకారెస్ట్, రుమేనియా
18 ఎకనమిస్ట్ ఇంటెలిజెన్స్ యూనిట్ సర్వే ప్రకారం భారత్‌లో అత్యంత చౌక అయిన నగరం ఏది?
    1) చెన్నై 2) ముంబై
    3) బెంగళూరు 4) న్యూఢిల్లీ
19. ప్రపంచంలో అత్యంత ఖరీదైన నగరం ఏది?
    1) హాంగ్‌కాంగ్ 2) సింగపూర్
    3) జ్యూరిచ్ 4) కోపెన్‌హాగెన్
20. భారత్‌లో పర్యటించిన షౌకతాలీ సోధున్ ఏ దేశానికి ఉప ప్రధానమంత్రి
    1) అజర్‌బైజాన్ 2) మాల్దీవులు
    3) ఆర్మేనియా 4) మారిషస్
21. ప్రముఖ బహుళజాతి ఉత్పత్తి సంస్థ వోల్వో ఏ దేశానికి చెందింది?
    1) స్వీడన్ 2) నార్వే
    3) నెదర్లాండ్స్ 4) జర్మనీ
22. కె.సి.కె అంతర్జాతీయ అవార్డులను ఏ రంగంలో విశిష్ట కృషి చేసినవారికి ప్రదానం చేస్తారు?
    1) చలనచిత్ర రంగం 2) పత్రికా రంగం
    3) సామాజిక సేవ 4) ప్రజా సేవ
23. ఫోర్బ్స్ 'ప్రపంచ బిలియనీర్లు - 2017' జాబితాలో ముకేశ్ అంబానీకి ఏ స్థానం లభించింది?
    1) 31 2) 41 3) 33 4) 43
24. ఫోర్బ్స్ బిలియనీర్ల జాబితాలో రెండో స్థానాన్ని పొందిన వారెన్ బఫెట్ ఏ సంస్థకు అధిపతి?
    1) అమెజాన్ 2) ఒరాకిల్
    3) వెరైజాన్ 4) బెర్క్‌షైర్ హతవే
25. ఫార్చ్యూన్ 'ప్రపంచంలోని 50 మంది గొప్ప నాయకుల' జాబితాలో 26వ స్థానం దక్కించుకున్న భారతీయ మహిళ ఎవరు? (ఈ జాబితాను 2017, మార్చిలో విడుదల చేశారు)
    1) కిరణ్ మజుందార్ షా
    2) చందా కొశ్చర్
    3) సావిత్రి జిందాల్
    4) అరుంధతీ భట్టాచార్య
26. ఫార్చ్యూన్ ప్రపంచంలోని 50 మంది గొప్ప నాయకుల జాబితాలో అగ్రస్థానం ఎవరికి లభించింది?
    1) థియో ఎప్‌స్టిన్ 2) జాక్ మా
    3) పోప్ ఫ్రాన్సిస్ 4) మెలిందా గేట్స్
27. ఇంటర్నెట్ సంస్థ టికోనా నెట్‌వర్క్స్‌కు చెందిన 4జీ వ్యాపారాన్ని రూ.1600 కోట్లకు కొనుగోలు చేసిన సంస్థ ఏది?
    1) వొడాఫోన్ 2) ఎయిర్‌టెల్
    3) రిలయన్స్ జియో 4) బీఎస్ఎన్ఎల్
28. 'స్టేట్ ఆఫ్ ది ఇయర్' పురస్కారాన్ని ప్రముఖ టీవీ చానల్ 'సీఎన్‌బీసీ టీవీ18' ఏ రాష్ట్రానికి ప్రదానం చేసింది?
    1) మహారాష్ట్ర 2) తెలంగాణ
    3) గుజరాత్ 4) ఆంధ్రప్రదేశ్
29. 2017 మార్చి 28, 29 తేదీల్లో జీ-20 ఫ్రేమ్‌వర్క్ వర్కింగ్ గ్రూప్ (ఎఫ్‌డబ్ల్యూజీ) సమావేశాలకు ఆతిథ్యమిచ్చిన నగరం ఏది?
    1) పనాజీ 2) న్యూఢిల్లీ
    3) వారణాసి 4) భోపాల్
30. 2017 మార్చిలో అమెరికాకు చెందిన ఫైనాన్షియల్ మ్యాగజైన్ 'బ్యారన్స్', వరల్డ్ 30 బెస్ట్ సీఈవోల జాబితాను విడుదల చేసింది. దీనిలో చోటు దక్కించుకున్న హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ ఎండీ ఎవరు?
    1) దీపక్ పరేఖ్ 2) రానా కపూర్
    3) ఆదిత్య పూరి 4) దీపక్ మిశ్రా
31. భారత క్రికెట్ జట్టు బోర్డర్ - గవాస్కర్ ట్రోఫీని ఏ దేశాన్ని ఓడించి కైవసం చేసుకుంది?
    1) వెస్టిండీస్ 2) ఇంగ్లండ్
    3) న్యూజిలాండ్ 4) ఆస్ట్రేలియా

సమాధానాలు

1) 3;	2) 2;	3) 3;	4) 4;
5) 2;	6) 3;	7) 1;	8) 4;
9) 2;	10) 3;	11) 4;	12) 2;
13) 2;	14) 4;	15) 3;	16) 2;
17) 1;	18) 3;	19) 2;	20) 4;
21) 1;	22) 2;	23) 3;	24) 4;
25) 4;	26) 1;	27) 2;	28) 4;
29) 3;	30) 3;	31) 4	

జీ-20

ప్రపంచంలోని 20 అతిపెద్ద ఆర్థిక వ్యవస్థల కూటమే జీ-20 లేదా గ్రూప్ ఆఫ్ ట్వంటీ 20. ఇది 1999లో ఆర్థిక మంత్రులు, కేంద్ర బ్యాంకుల గవర్నర్ల సమావేశంగా ఏర్పడింది. అయితే 2008లో ఏర్పడిన ఆర్థిక మాంద్యం తర్వాత ఇది దేశాధినేతల శిఖరాగ్ర సదస్సుగా రూపాంతరం చెందింది. ఈ వేదికలో ప్రపంచ ఆర్థిక వ్యవస్థలోని ముఖ్యమైన అంశాలను చర్చిస్తారు. జీ-20లో అర్జెంటీనా, ఆస్ట్రేలియా, బ్రెజిల్, కెనడా, చైనా, ఫ్రాన్స్, జర్మనీ, భారత్, ఇండోనేషియా, ఇటలీ, జపాన్, మెక్సికో, రష్యా, సౌదీ అరేబియా, దక్షిణ కొరియా, దక్షిణాఫ్రికా, టర్కీ, యునైటెడ్ కింగ్‌డమ్, యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా దేశాలతోపాటు యూరోపియన్ యూనియన్ (ఈయూ) సంస్థకు కూడా సభ్యత్వం ఉంది. జీ-20 దేశాలు.. ప్రపంచంలో మూడింట రెండింతల జనాభా కలిగి ఉన్నాయి. ప్రపంచ జీడీపీలో 85 శాతం, ప్రపంచ వాణిజ్యంలో 80 శాతం వాటా కలిగి ఉన్నాయి. జీ-20 తొలి శిఖరాగ్ర సదస్సును 2008 నవంబర్‌లో అమెరికా రాజధాని వాషింగ్టన్ డి.సి.లో నిర్వహించారు.

12వ జీ-20 సదస్సు

12వ జీ-20 శిఖరాగ్ర సదస్సును 2017 జూలై 7, 8 తేదీల్లో జర్మనీలోని హాంబర్గ్ నగరంలో నిర్వహించారు.



ఈ సదస్సుకు సౌదీ అరేబియా రాజు సల్మాన్ మినహా మిగతా సభ్యదేశాల దేశాధినేతలు లేదా ప్రభుత్వ నేతల హాజరయ్యారు. సౌదీ అరేబియా తరపున ఆ దేశ మంత్రి ఇబ్రహీం అబ్దుల్ అజీజ్ అల్ - అసఫ్ పాల్గొన్నారు. సభ్యదేశాల నాయకులతోపాటు గినియా, నెదర్లాండ్స్, నార్వే, సెనెగల్, సింగపూర్, స్పెయిన్, స్విట్జర్లాండ్, వియత్నాం దేశాల నేతలు కూడా అతిథులుగా పాల్గొన్నారు. పలు అంతర్జాతీయ సంస్థల అధిపతులు కూడా హాంబర్గ్ సదస్సులో పాల్గొనడం విశేషం. వీరిలో ఐక్యరాజ్యసమితి, ప్రపంచ బ్యాంక్, అంతర్జాతీయ ద్రవ్యనిధి, ఆహార వ్యవసాయ సంస్థ, అంతర్జాతీయ కార్మిక సంస్థ, ప్రపంచ వాణిజ్య సంస్థ, ప్రపంచ ఆరోగ్య సంస్థ, ఆర్గనైజేషన్ ఫర్ ఎకనమిక్ కోఆపరేషన్ అండ్ డెవలప్‌మెంట్ సంస్థల అధిపతులున్నారు.

హాంబర్గ్ సదస్సులో నేతలు ప్రధానంగా ఉగ్రవాదంపై చర్చించారు. ఉగ్రవాద స్థావరాలను సమూలంగా నిర్మించాలని, వాటికి నిధులు, ఆయుధాల సరఫరాను కట్టడి చేయాలని పిలుపునిచ్చారు. ఉగ్రవాదానికి సంబంధించిన సమాచారాన్ని ఇచ్చిపుచ్చుకోవాలని, నిఘా వర్గాల మధ్య సమన్వయాన్ని పెంపొందించుకోవాలని ఒక సంయుక్త ప్రకటనను విడుదల చేశారు. భారత ప్రధాని నరేంద్ర మోదీ మరోసారి ఉగ్రవాదంపై తన గళాన్ని వినిపించారు. ఉగ్రవాదులను ప్రోత్సహిస్తున్న దేశాలపై గట్టి చర్యలు తీసుకోవాలని కోరారు. ఉగ్రవాద నిర్మూలన కోసం మోదీ 11 అంశాల కార్యాచరణ అజెండాను సదస్సులో ప్రతిపాదించారు.

ఉగ్రవాద వ్యతిరేక పోరాటంతోపాటు వాతావరణ మార్పులు, ప్రపంచ వాణిజ్యం, వలసల సమస్య, పెట్టుబడులు తదితర కీలకాంశాలపై సభ్యదేశాల నేతలు చర్చించారు. వాతావరణమార్పులు తప్ప మిగిలిన కీలకాంశాలపై సభ్యదేశాలు ఏకాభిప్రాయాన్ని సాధించగలిగాయి. వాతావరణ మార్పులపై కుదిరిన పారిస్ ఒప్పందాన్ని అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ వ్యతిరేకిస్తున్నారు. హాంబర్గ్ జీ-20 సదస్సు సందర్భంగా ఐదు బ్రిక్స్ దేశాధినేతల అనధికార సమావేశం కూడా జరిగింది. ఈ సందర్భంగానే ప్రధాని మోదీ.. చైనా అధ్యక్షుడు జీ జిన్‌పింగ్‌ను కలుసుకున్నారు. సదస్సుకు హాజరైన వివిధ దేశాధినేతలతో విడివిడిగా ద్వైపాక్షిక చర్చలు కూడా జరిపారు.

జీ-20 సదస్సులు

సంవత్సరం	ఆతిథ్య నగరం	దేశం
2008 నవంబర్	వాషింగ్టన్ డిసి	అమెరికా
2009 ఏప్రిల్	లండన్	యూకే
2009 సెప్టెంబర్	పిట్స్‌బర్గ్	అమెరికా
2010 జూన్	టోరంటో	కెనడా
2010 నవంబర్	సియోల్	దక్షిణ కొరియా
2011 నవంబర్	కేన్స్	ఫ్రాన్స్
2012 జూన్	లాస్‌కబోస్	మెక్సికో
2013 సెప్టెంబర్	సెయింట్‌పీటర్స్‌బర్గ్	రష్యా
2014 నవంబర్	బ్రిస్బేన్	ఆస్ట్రేలియా
2015 నవంబర్	అంతాల్యా	టర్కీ
2016 సెప్టెంబర్	హాంగ్‌జూ	చైనా
2017 జూలై	హాంబర్గ్	జర్మనీ

13వ జీ-20 శిఖరాగ్ర సదస్సును 2018లో అర్జెంటీనా రాజధాని బ్యూనస్ ఎయిర్స్‌లో నిర్వహించనున్నారు.

బీజెపి జిల్లా స్థాయి సమావేశం విజయవంతం చేయాలి

బీజేపీ రాష్ట్ర ప్రధాధికారి పాకల పాటి

(మనం ప్రతినిధి శ్రీకాకుళం)ఈనెఉల చివరి వారంలో బీజేపి జిల్లా స్థాయి సమావేశం జరుగుతుందని ఈ సమావేశానికి పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి మురళీధరరావు ముఖ్య అతిధిగా హాజరవుతున్నారని పార్టీ శ్రేణులు నాయకులు విజయవంతంచేయాలని బీజేపీ రాష్ట్ర పధాధికారి పాకలపాటి సన్యాసిరాజు పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక బీజేపి జిల్లా పార్టీ కార్యాలయంలో శ్రీకాకుళం నియోజకవర్గ, పోలింగ్ బూత్ కేంద్రాల ఇన్‌చార్జ్‌ల సమావేశం జరిగింది. ముఖ్య అతిధిగా పాల్గొన్న పాకల పాటి మాట్లాడుతూ కార్యకర్తలు, నాయకులు అంకిత భ ఆవంతో పనిచేసి రానున్న ఎన్నికల్లో పాఈ్ట విజయమే లక్ష్యంగా సంస్థాగత బలోపేతం దిశగా జిల్లా స్థాయి సమావేశం జరుగుతుందన్నారు. పోటీకి ఆశక్తిగల నాయకులు సంసిద్ధంగా ఉండాలని కోరారు. రాష్ట్ర కార్యదర్శి పైడి



వేణుగోపాలం అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో కిషాన్ మోర్చ రాష్ట్ర అధ్యక్షులు పూడి తరుపతిరావు, జిల్లా అధ్యక్షులు కోటగిరి నారాయణరావు, శవ్వాన ఉమామహేశ్వరి, గొద్దు భాగ్యలక్ష్మీ , అట్టాడరవిబాబ్జి తదితరులు మాట్లాడుతూ మోదీపాలనను ప్రజలు స్వాగతిస్తున్నారని ఇప్పటికే బీజేపి సిద్దాంతాలను విస్తృతంగా ప్రచారం చేయడంతోపాటు కేంద్రం నిధులతో చేపడుతున్న వివిధ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరువ చేయడం జరుగుతుందని అన్నారు. ఈ సమావేశంలో దుప్పల రవీంధ్ర , అల్లు మల్లేశ్వర రావు, భానోజి రావు, సంపతిరావు రమణ మూర్తి, గాంధి, దయాసాగర్, సురేష్‌బాబు సింగ్, చల్లా శ్రీదేవి, రుప్పా రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగుల సామాజిక బాధ్యత అభినందనీయం

(మనం ప్రతినిధి శ్రీకాకుళం) జిల్లాకుచెందిన అన్ని ప్రభుత్వ శాఖల ఉద్యోగులు తమవంతు సామాజిక బాధ్యతగా వంశదార నిర్వాశితుల పట్ల స్పందించి ముందుకు రావడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ కె. ధనంజయరెడ్డి ప్రశంసించారు. ఆదివారం జేసి కెవి.ఎన్. చక్రదరబాబు, స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి వంశదార నిర్వాశిత గ్రామాలను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 19 గ్రామాలకుచెందిన ప్రజలు ప్రాజెక్టుల నిర్మాణం వేగవంతంగా పూర్తిచే సేందుకు ఎంతగానో సహకరించాని తమ స్వగ్రామాలను ఇళ్లు వదిలి పునరావాస కాలనీలకు తరలివెళ్లడం జరిగిందని వీరి త్యాగం ఎంతో అభినందనీయమన్నారు. వారిని అన్ని విధాలుగా ఆదుకునేలా ప్రభుత్వ పక్షాన చర్యలు చేపడుతున్నామని పునరావాస కాలనీల్లో మౌళిక వసతులు కల్పించడంతోపాటు న్యాయం జరిగేలా చర్యలు చేపడుతున్నామని తెలిపారు. జిల్లాలో అన్ని శాఖల ఉద్యోగ యంత్రాంగం సామాజిక స్ప్రృహతో ముందుకు వచ్చిన నిర్వాశితులకు దుప్పట్లు పంపిణీచేయడం ఎందరికో స్ఫూర్తిదాయకమన్నారు. నూతన సంవత్సరం వేడుకల్లో పుష్పగుచ్చాలతోపాటు ఇతర సంబరాలకు ఎంతో నగదును వెచ్చించడం జరుగుతుందని వీటిని నివారించి జిల్లా యంత్రాంగం నిర్వాశితుల కోసం ఖర్చుచేయడాన్ని ఆయన ప్రశంసించారు. జిల్లాలో పనిచేస్తున్న వివిధ శాఖలు ఎంతో వితరణతో రూ 12.50 లక్షల విలువగల ఐదువేల దుప్పట్లును నిర్వాశిత కోలనీల్లో తత్కాలిక గృహాల్లో



నివాసం ఉంటున్న కుటుంబాలకు జిల్లా కలెక్టర్ ధనంజయరెడ్డి ఆదివారం నిర్వహించిన కార్యక్రమంలో అందజేసారు. జేసి కె.వి.ఎన్. చక్రదరబాబు, మాట్లాడుతూ 2002లో ప్రారంభమైన ప్రాజెక్టు ఇప్పటికీ ఒక దశకుచేరిందని ఇందుకోసం నిర్వాశి తులు అందించిన సహకారం ఎంతో గొప్ప దన్నారు. కాలనీలో 155 పనులను 10.54 కోట్లతో చేపడుతున్నామని కాలనీల్లో అంగన్వాడీ కేంద్రాల ఏర్పాటు పాఠశాలలు ఇతర అవసరాలు తగ్గ నిర్మాణాలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పాతపట్నం శాసన సభ్యులు కలమట వెంకటరమణతోపాటు, పాలకొండ ఆర్డీఓ ఆర్. గున్నయ్య, డీఎంఅండ్‌హెచ్‌ఓ తిరుపతిరావు, వీసీ కార్పొరేషన్ ఇడి రాజారావు, వ్యవసాయ శాఖ జెడి రామారావు, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి జగన్నాధరావు, జిల్లా ఆరోగ్యరక్షజిల్లా సమన్వయ అధికారి డాక్టర్ మెండ ప్రవీణ్, , ఎండీఓ రాజేశ్వరరావు, తహశీల్దారు సావిత్రి తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా జిల్లాలో గిరిజన ప్రాంతాల్లో నివాసముంటున్న గిరిజనులకు పంపిణీ చేయగా మిగిలిన దోమతెరలను సైతం నిర్వాశిత గ్రామాల్లో నిర్వాశితులకు పంపిణీచేసారు.

మహేష్ బాబు సేవా సమితి సేవలు స్ఫూర్తిదాయకం

- ఎంపీ కింజరాపు రామ్మోహన్నాయుడు - అనురాగ నిలయం చిన్నారులకు దుస్తులు పంపిణీ



(మనం ప్రతినిధి, శ్రీకాకుళం) జిల్లాలో మహేష్‌బాబు సేవా సమితి యు. శ్రీనివాస్ ఆధ్వర్యంలో చేపడుతున్న సామాజిక సేవా కార్యక్రమాలు స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నాయని శ్రీకాకుళం పార్లమెంట్ సభ్యులు కింజరాపు రామ్మోహన్నాయుడు అభినందించారు. ఆదివారం మహేష్‌బాబు సేవా సమితి ఆధ్వర్యంలో స్థానిక అనురాగ నిలయం చిన్నారులకు దుస్తుల పంపిణీ కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిధిగా ఎంపీ కింజరాపు రామ్మోహన్నాయుడు హాజరై చిన్నారులకు దస్తులను అందజేసారు. సంక్రాంతికి అంతా సంతోషంగా జరుపుకోవాలని ఎంతో మంచి సంకల్పంతో సేవా సమితి సభ్యులు చిన్నారులకు దుస్తుల పంపిణీకి ముందుకు రావడం అభినందనీయమన్నారు. మంచి కార్యక్రమాలకు నాంది పలుకుతుందని ఈ కార్యక్రమంలో తనను భాగస్వామ్యం చేయడం ఎంతో సంతృప్తి సంతోషాన్ని కలిగిస్తోందన్నారు. నిస్సాహుయులకు అండగా నిలవడం ఎంతో గొప్ప సేవా కార్యక్రమమని యువతలో స్ఫూర్తిని నింపి దానిని మరింత సమాజం పట్ల బాధ్యతగా వ్యవహరించేందుకు ఈ తరహా కార్యక్రమాలు దోహదపడతాయన్నారు. అనురాగ నిలయం అభివృద్ధికి మౌళిక సదుపాయాల కల్పనకు తనవంతు కృషిచేస్తానని త్వరలోనే వృద్దులకు సైతం అనురాగ నిలయంలో ఆశ్రయం కల్పించి ఆదరించే చర్యలు చేపట్టడం ఎంతో శుభదాయకమని అన్నారు. అనంతరం చిన్నారులకు నూతన సంవత్సర సంక్రాంతి శుభాకాంక్షలను ఎంపీ అందజేసారు. నూతన సంవత్సరంతో బర్త్‌డే నిర్వహించుకుంటున్న అనురాగ నిలయం చిన్నారులు ఎస్. సుజాత, కృష్ణవేణి, హారిక, గీతాంజలి తరుపున బర్త్‌డే కేక్‌ను కట్‌చేసి వారిని అభినందించారు. ఈకార్యక్రమంలోఅనురాగ నిలయం వ్యవస్థాపకులు రెడ్ క్రాస్ ఛైర్మన్ జగన్మోహన్‌రావు, తోపాటు ప్రిన్స్ మహేష్‌బాబు సేవా సమితి జిల్లా ఫ్యాన్స్ గౌరి, సాజు, కార్తీక్, కిషోర్, యశ్వంత్, భాస్కర్, ఈశ్వర్, అర్ధాఫ్, అనీల్, దినేష్, మురళి, సాయికృష్ణ ఉన్నారు.

ప్రగతి బాటన వాల్తేరు డివిజన్

విశాఖపట్నం : విశాఖ కేంద్రంగా పనిచేసే వాల్తేరు రైల్వే డివిజన్ ఈ ఆర్ధిక సంవత్సరం మొదటి ఎనిమిది నెలల్లో గణనీయమైన ప్రగతి కనపర్చింది. తూర్పుకోస్తా జోన్ లోని వాల్తేరు డివిజన్ ఇటు సరకు రవాణా, అటు ప్రయాణీకుల చేరవేతలో గత ఏడాది రికార్డులను అధిగమించింది. వాల్తేరు డివిజన్‌కు ప్రాణం లాంటిదైన కొత్తవలస-కిరండల్ (కే కే) లైన్‌లో కొండ చరియలు విరిగిపడి రెండు నెలల పాటు రాకపోకలు స్థంభించినా దాని ప్రభావం పెద్దగా కనిపించలేదు. 2017 వ సంవత్సరం ఏప్రిల్ నుంచి నవంబర్ వరకూ 36.08 మిలియన్ టన్నుల సరకు రవాణాతో డివిజన్ కొత్త రికార్డును నెలకొల్పింది. గత ఏడాది ఈ సమయంలో 34.74 మిలియన్ టన్నుల సరకును రవాణా చేసింది. ఈ రవాణా ద్వారా ఈ ఏడాది 4,114 కోట్ల రూపాయలను ఆర్జించగా, గత ఏడాది 3,794 కోట్ల రూపాయల ఆదాయం వచ్చిందని డివిజినల్ రైల్వే మేనేజర్ ముఖుల్ శరణ్ మాథూర్ నిర్ధారించారు. గత ఏడాది కంటే ఈ ఏడాది ప్రయాణీకుల సంఖ్య కాస్త తగ్గినప్పటికీ ఆదాయం పెరగడం గమనార్హం. ఈ ఆర్ధిక సంవత్సరం మొదటి ఎనిమిది నెలల్లో 23.65 మిలియన్ల మంది ప్రయాణించగా, గత ఏడాది ఈ సంఖ్య 23.82 మిలియన్లు. అయితే, ఆదాయం మాత్రం గత ఏడాది వచ్చిన 332 కోట్ల రూపాయల నుంచి 362 కోట్ల రూపాయలకు పెరిగింది. టికెట్‌లేకుండా ప్రయాణాలు చేసిన వారి నుంచి అపరాధ రుసుముగా ఈ ఏడాది రూ.7.21 కోట్ల ను వసూలు చేయగా, గత ఏడాది ఆ మొత్తం రూ.5.9 కోట్లు. గోపాలపట్నం - దువ్వాడ స్టేషన్‌ల మధ్య చేపట్టిన ఆటోమేటిక్ సిగ్నలింగ్ వ్యవస్థ ఏర్పాటు పనులు డిసెంబర్ 31 వ తేదీ నాటికి పూర్తయ్యాయి. ఇప్పటికే ఈ వ్యవస్థ విశాఖ-గోపాలపట్నం స్టేషన్‌ల మధ్య పనిచేస్తుంది. విశాఖపట్నం జంక్షన్ రైల్వే స్టేషన్‌లో ఫుట్‌ఓవర్ బ్రిడ్జి నిర్మాణం సగం వరకూ పూర్తి అయింది. మిగిలిన పనులు చురుగ్గా జరుగుతున్నాయి.